జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

NIZAMABAD EDITION

నిజామాబాద్ సోమవారం 17 ఆగస్టు 2026 సంపుటి : 16 సంచిక : 196 పేజీలు : 8 వెల : 1/- RNI No. TELTEL/2010/35558

శ్రీ పరాభవ నామ సంవత్సరం ఆషాఢ మాసం గ్రీష్మ ఋతువు దక్షిణాయణం సూర్యోదయం: 5.42 । సూర్యాస్తమయం: 6.22 చంద్రోదయం: 4.57 । చంద్రాస్తమయం: 5.20 తిథి: బహుళ చతుర్దశి రా. 1.37 వరకు, తదుపరి అమావాస్య నక్షత్రం: పుష్యమి సా. 10.23 వరకు, తదుపరి ఆశ్లేష యోగం: సిద్ధి రా. 8.18 వరకు, తదుపరి వ్యతీపాత కరణం: భద్ర మ. 2.45 వరకు, తదుపరి శకుని రా. 1.37 వరకు, తదుపరి

Published from : NIZAMABAD, WARANGAL, RANGAREDDY, KAMMAM, NALAGONDA http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

WANTED

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జ్‌లు మరియు మండల రిపోర్టర్లు కావలెను.
అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు 9440231967





## వివాహ మహోత్సవంలో సీఎం రేవంత్ రెడ్డి

### ముఖ్యమంత్రిని కలిసిన జిల్లా కలెక్టర్

### ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్మోహన్ రావు .. ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ

### ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసిన జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్

**కామారెడ్డి ప్రతినిధి ఆగస్టు 16 (ప్రజా జ్యోతి)**

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదివారం కామారెడ్డి జిల్లా బిచ్కుందకు విచ్చేశారు. జుక్కల్ శాసనసభ్యులు తోట లక్ష్మీకాంతారావు కుమార్తె వివాహ విందు కార్యక్రమానికి హాజరయ్యేందుకు బిచ్కుందకు చేరుకున్న ముఖ్యమంత్రిని జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ ముఖ్యమంత్రికి పుష్పగుచ్ఛం అందించి స్వాగతం పలికారు. అనంతరం జిల్లాలోని వివిధ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమలుకు సంబంధించిన అంశాలపై ముఖ్యమంత్రితో మర్యాదపూర్వకంగా చర్చించారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.







## బయో దందా

### వ్యర్థాల తరలింపునకు వసూళ్లు..

### చెత్త, కాలువల్లో పడేస్తున్న వైనం



**నిజామాబాద్**

వైద్యానికి హబ్‌గా మారుతున్న నిజామాబాద్ నగరాన్ని తాజాగా వెంటాడుతున్న 'బయో'త్పాతం ఇది. ఖలీల్‌వాడితో పాటు వివిధ ప్రాంతాల్లో ఎక్కడ పడితే అక్కడ బయోవ్యర్థాలు దర్శనమిస్తున్నాయి. గడువు తీరిన ఔషధాలతో పాటు వాడిపారేసే సిరంజీలు, టానిక్ సీసాలే కాదు.. ఆపరేషన్ థియేటర్ వ్యర్థాలూ ఇక్కడ దర్శనమిస్తున్నాయి. వీటి నుంచి భయంకర రోగాలు వ్యాప్తి చెందే ప్రమాదం ఉంటుందని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. అడిగినన్ని డబ్బులిస్తే కానీ వ్యర్థాలు తరలించబోమని నగరపాలక సిబ్బంది 'బయో' దందా సాగిస్తుంటే.. అంతా మా ఇష్టం అంటూ ఆసుపత్రుల యాజమాన్యాలు జీవ వ్యర్థాలను యథేచ్ఛగా పారబోస్తూ బాధ్యత విస్మరిస్తున్న వైనమిది.
కొన్ని ఆసుపత్రుల్లోని ల్యాబ్‌లలో వెలువడే వ్యర్థాలు, మందుల సీసాలు, ఆపరేషన్

- మిగతా 2లో

## విద్యార్థి భవితకు.. 'విజ్ఞాన్ మంథన్'



విద్యార్థుల్లోని శాస్త్రీయ నైపుణ్యాన్ని గుర్తించి, విజ్ఞానశాస్త్ర రంగంలో దేశ పురోగతిపై అవగాహన, ప్రయోగాలపై మక్కువ పెంచడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఏటా పలు కార్యక్రమాలు అమలు చేస్తున్నాయి. ఇందులో భాగంగా విజ్ఞానభారతి, విజ్ఞాన్ ప్రసార్, ఎస్‌సీఈఆర్‌టీ సంయుక్త ఆధ్వర్యంలో 'విద్యార్థి విజ్ఞాన్ మంథన్(వీవీఎం)' పేరిట ప్రతిభా పరీక్ష నిర్వహిస్తోంది. 6-11 తరగతులు చదువుతున్న విద్యార్థులు అర్హులు. రూ.200 రుసుం చెల్లించి, వెబ్‌సైట్ https://vvm.org.in లో సెప్టెంబరు 30 వరకు వివరాలు నమోదు చేసుకోవాలి. పరీక్ష ఆన్‌లైన్ విధానంలో తెలుగు/ఆంగ్లం/హిందీతో పాటు ఇతర ప్రధాన ప్రాంతీయ భాషల్లో ఉంటుంది. వెబ్‌సైట్/చరవాణి యాప్ ఆధారితంగా పరీక్ష రాసుకోవచ్చు. 6, 7, 8 తరగతుల విద్యార్థులు జూనియర్, 9, 10, 11 తరగతుల వారు సీనియర్ విభాగంలో జరిగే పరీక్షలకు హాజరు కావాలి. చరవాణి/ట్యాబ్/ల్యాప్‌టాప్/డెస్క్‌టాప్ ఏదైనా వినియోగించి పరీక్ష రాయొచ్చు. పోటీలు జిల్లా, రాష్ట్ర, జాతీయస్థాయిలో ఉంటాయి. రాష్ట్ర, జాతీయస్థాయిలో ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు నగదు పురస్కారం, ప్రశంసా పత్రాలు అందజేస్తారు. జాతీయస్థాయి క్యాంపులు, శ్రీజాన్ ఇంటర్న్‌షిప్ ప్రోగ్రాం కింద ఇస్రో, డీఆర్‌డీవో, సీఎస్‌ఐఆర్, బీఏఆర్‌సీ వంటి పరిశోధన సంస్థల శాస్త్రవేత్తలతో నేరుగా సంభాషించడం, శిక్షణ పొందే అవకాశం పొందవచ్చు. విజేతలకు భాస్కర పేరిట ఉపకార వేతనాలు, ప్రముఖ సైన్స్ ప్రయోగశాలలు సందర్శించే అవకాశం కల్పిస్తారు.



## దిష్టి తగలకుండా రైతు వినూత్న ఆలోచన



**పోతంగల్, ప్రజా జ్యోతి, ఆగస్టు 16**

పోతంగల్ మండల కేంద్రంలోని మారుతి అనే రైతు తను పండించే కూరగాయల పంటకు దిష్టి తగలకుండా ఈ రైతు మాత్రం వినూత్నంగా ఆలోచించి తన కూరగాయల తోటలో మహిళల చిత్రాలను ఏర్పాటు చేశాడు. తన పొలంలో ఏర్పాటుచేసిన ఈ చిత్రాలు చూపరులను ఆకట్టుకుంటున్నాయి. మండల పరిధిలోని రైతు తన పొలంలో టమాట, పచ్చిమిర్చి తదితర కూరగాయల పంటలను సాగు చేస్తున్నాడు. నీటి వినియోగాన్ని తగ్గించేందుకు డ్రిప్ పద్ధతిని అవలంబిస్తూ పంటలను సాగు చేస్తున్నాడు. పంటకు నరుల దిష్టి తగలకుండా పొలం మధ్యలో, చుట్టుపక్కల మహిళల చిత్రాలను కర్రలకు అమర్చి ఏర్పాటు చేశాడు. కొత్తగా నిర్మించే భవనాలకు దిష్టి తగలకుండా బొమ్మలను ఏర్పాటు చేసే విధానాన్ని స్ఫూర్తిగా తీసుకుని, తన పొలంలోని ఇలా ఏర్పాటు చేసినట్లు రైతు తెలిపాడు. ప్రస్తుతం పంటల ఆశాజనకంగా ఉండడంతో రైతు ఆనందం వ్యక్తం చేస్తున్నాడు. తక్కువ నీటితో అధిక

- మిగతా 2లో

## అస్తవ్యస్తంగా రోడ్లు






**ప్రజా జ్యోతి బోధన్ ఆగస్టు15...** బోధన్ పట్టణంలోని ఆటోనగర్ కాలనీలో వర్షం పడితే చాలా ఇబ్బందిగా ఉంది ఇప్పటికైనా పై అధికారులు మరియు బోధన్ ఎమ్మెల్యే గారు స్పందించి మా యొక్క కాలనీలో రోడ్డు వేయించాలని ఆటోనగర్ కాలనీ వాసులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు ఇప్పటికైనా బోధన్ ఎమ్మెల్యే మాపై దయవుంచి మయొక్క కాలనీలో రోడ్డు వేయించాలని ఆయనకు మేము కోరుకుంటున్నాం ఇప్పటికైనా ప్రభుత్వ అధికారులు మరియు మున్సిపల్ కమిషనర్ మా ఏరియా కొచ్చి ఒకసారి విజిట్ చేసి మా యొక్క పరిస్థితిని చూసి మాకు మనం రోడ్డు వేయించాలని రాత్రి సమయంలో పెద్ద పెద్ద పాములు తిరుగుతున్నాయని అలాగే ఇద్దరు వ్యక్తులకు కాటువేసేయని వ్యక్తులు ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారని కాలనీవాసులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు



# వామ్మో

## వర్షం కాలం పాములుంటాయ్...జాగ్రత్తలు..!
## పాము కాటుకు ముందు... జాగ్రత్తే మందు..
## పాములతో రైతులు, ప్రజలు జాగ్రత్త
## కరిచిన వెంటనే వైద్యులకు ఆశ్రయించాలి
## ఆసుపత్రిలో అందుబాటులో మందులు
## వైద్యాధికారి డాక్టర్ సురేష్ రామారెడి (పీహెచ్సీ)

**కామారెడ్డి ప్రతినిధి ఆగస్టు 16 ( ప్రజా జ్యోతి)**
వర్షాలతో పాటే పాములు వస్తుంటాయి. జూన్ నుంచి సెప్టెంబర్ వరకు పాములు ఇతర విషకీటకాల బెడద అధికంగా ఉంటోంది. ధాన్యపు గాదెలు, గడ్డివాములు, మొదలైనవి ఉండే చోట ఎలుకలు తిరుగుతుంటాయి. పొలాల వద్ద గట్ల మధ్య ఎలుకలను తినడానికి పాములు వస్తుంటాయి. తడిగా ఉండే చోట కప్పలు చేరుతాయి. వాటిని తినడానికి పాములు వస్తాయి. వర్షపు నీటితో పుట్టలు నిండిపోవడంతో అవి బయటకు వస్తాయి. ఇంటి చుట్టూ ఎక్కువగా గడ్డి ఉంటే ఎప్పటికప్పుడూ శుభ్రం చేసుకోవాలి. అదేవిధంగా చీమల పుట్టలు కూడా తొలిగించాలి. చెత్తాచెదారం ఎక్కువై ఎలుకల సంఖ్య పెరగడంతో వాటి కోసం పాములు జనావాసాల్లోకి వస్తుంటాయి. కాబట్టి తగిన జాగ్రత్తలు తీసుకోవాలి. గ్రామాల్లో చాలాచోట్ల ప్రజలు ఇంటి ఆరుబయట పడుకుంటారు. అలాంటప్పుడు పాములు వచ్చే అవకాశం ఉంది. అలాంటప్పుడు దోమతెరలు వాడాలి. కొన్ని జంతువులు పాములను చూసి అరుస్తాయి. అలాంటప్పుడు వెంటనే అలర్ట్ కావాలి. కప్పలు, ఎలుకలు ఇంట్లో ఉంటే వాటిని తినేందుకు పాములు వస్తాయి. మట్టిగోడలు, ఫ్లోరింగ్ లేని ఇండ్లలోకి పాములు ఎక్కువగా వస్తాయి. వానకాలం సీజన్‌లో గ్రామీణ ప్రాంతాల్లో చాలా మంది పాముకాటుకు గురై మరణిస్తుంటారు. పాముకాటుకు గురికావద్దంటే ప్రజలు కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలి.

**పాములు-రకాలు**
పాముల్లో చాలా వాటికి విషయం ఉండదు. తాచు, కట్లపాము వంటి 15 శాతం ప్రమాదకరమైన సర్ప జాతులతోనే ప్రమాదం ఉంటుంది. అన్ని పాము కాట్లు ప్రమాదకరమైనవి కావు. సాధారణంగా 50శాతం పాముకాట్లు విషంలేని, ప్రమాదం లేని మామూలు గాయాలే. సాధారణ చికిత్స తీసుకుంటే ఈ గాయాలు నయమవుతాయి. పాముల కన్నా చాలా మంది షాక్‌తోనే ప్రాణం మీదికి తెచ్చుకుంటారు.

**పాముకాటుకు ప్రథమ చికిత్స..**
పాము కరిచిన వ్యక్తి కాటును పరిశీలిస్తే విషసర్పం కరిచిన ప్రదేశంలో రెండు రంధ్రాలు ఉండి వీటి నుంచి రక్తం కారుతూ ఉంటుంది. విషరహిత పాము కరిచిన అనేక రంధ్రాలు ఉంటాయి. కాటుకు గురైన వెంటనే కాటుకు గురైన అవయవంపై భాగంలో తాడుతో గాని, గుడ్డతో గాని రక్తప్రసరణ జరగకుండా గట్టిగా కట్టాలి. కాటుకు గురైన భాగాన్ని పొటాషియం పర్మాంగనేట్‌తో కడిగి ఆ భాగంలో సుమారు రెండు సెంటీమీటర్ల లోతు గాడిపెట్టి రక్తం పిండి వేయాలి. తరువాత కాటుపై భాగంలో నుంచి వేడి నీటిని పోస్తూ ఉంటే చాలావరకు విషయం బయటకు పోతుంది. తరువాత పాముకాటు ప్రదేశంలో పటిక ముక్కను ఉంచాలి. బాధితుడిని కదలకుండా ఉంచి వేడి టీ గాని, కాఫీ గాని, పాలు గాని ఇవ్వాలి. ఒకవేళ బాధితుడికి శ్వాసక్రియ ఆగిపోతే కృతిమ శ్వాసక్రియ కల్పించాలి. కాటు వేసిన పాము ఏదో తెలిసిన వెంటనే యాటీవీనం ఇవ్వాలి. తెలియనప్పుడు పాలివోనం ఇవ్వాలి. పాము విషయం ప్రభావాన్ని విరిచేందుకు ఇంజక్షన్ ద్వారా ఇచ్చే యాంటీ స్నేక్ వీనమ్ సిరమ్‌లే కాక యాంటీ బయాటిక్స్ కూడా ఇవ్వాల్సి ఉంటుంది. పాము కరిచిన చోట విషంతో పాటు దాని నోట్లో ఉండే వందలాది రకాల ప్రమాదకర బ్యాక్టీరియా గాయాల్లోకి చేరుతుంది. యాంటీ బయాటిక్స్ ఇవ్వకపోతే గాయాల వద్ద చర్మం కుళ్లి అవయవాలు దెబ్బతినే ప్రమాదం ఉంది.

**భయాందోళనకు గురి కావద్దు.**
పాముకాటుకు గురైన వారు ఎట్టి పరిస్థితుల్లో ఆందోళన చెందవద్దు. ఆందోళన చెందితే గుండెపోటుకు గురయ్యే అవకాశాలు ఉన్నాయి. ప్రాథమిక చర్యగా కాటువేసిన భాగంలో కట్టు కట్టాలి. పాముకాటుకు గురైనవారు మూఢనమ్మకాల జోలికి వెళ్లవద్దు. కొందరు పాము కరవగానే కొన్ని రకాల ఆకు రసాలను పిండిపోస్తారు. అది మంచిది కాదు. మరికొందరు మంత్రాలను నమ్ముతారు. అవి ఏమాత్రం పనిచేయవు. ఇలా చేస్తే ప్రాణాలకే ముప్పు ఉంటుందని వైద్యులు చెబుతున్నారు. నాగుపాము రెండు మీటర్ల పొడవు గలిగి గోధుమ లేదా నలుపు రంగులో తలపైన సున్నా వంటి గుర్తును కలిగిన విష సర్పం. ఇది కాటేసిన కేవలం 15 నిమిషాల్లో శరీరంలోకి విషం ఎక్కుతుంది.

**పాము కరువగానే తీసుకోవాల్సిన జాగ్రత్తలు...**
1.పాముకాటుకు గురైన వ్యక్తి భయాందోళన చెందకూడదు. భయం వల్ల రక్తప్రసరణ పెరిగే విషయం త్వరగా వ్యాపించే ప్రమాదం ఉంది.
2. పక్కనున్నవారు కాటు వేసిన పాము విష సర్పమో కాదో గుర్తించే ప్రయత్నం చేయాలి. దానివల్ల రోగికి చికిత్స మరింత కచ్చితంగా చేసేందుకు వీలవుతుంది.
3. పాము కాటుకు గురైన వ్యక్తిని నాటు వైద్యం, మంత్ర తంత్రాలు అంటూ ఆలస్యం చేయకుండా సాధ్యమైనంత తొందరగా దగ్గరలోని ఆసుపత్రికి తీసుకెళ్లాలి.
4. పాము కాటుకు గురైన వ్యక్తిని నడిపించకుండా ఆటో లేదా అంబులెన్స్ లేదా ద్విచక్ర వాహనం లేదా చివరికి మంచం సాయంతోనైనా ఆసుపత్రికి తరలించాలి.
5.పాము కాటు వేయగానే ఆ గాయాన్ని కొందరు మరింతగా కొస్తే రక్తం పాటు విషం బయటకు వస్తుందని గాటు పెడతారు. కానీ ఇలా చేయడం చాలా ప్రమాదకరము ఒక్కోసారి పాము కాటుకన్న ఈ గాయం ప్రమాదకరంగా మారుతుంది.
6. మరికొందరు గాటు పెట్టి నోటితో పాము విషాన్ని పీల్చేస్తామంటారు. పాము కాటు వేయగానే దాని విషం రక్తం ద్వారా శరీరంలోని అన్ని భాగాలకు గుండెకు చేరుకుంటుంది. కాబట్టి దీని వల్ల ప్రయోజనం ఉండదు.
7. రాత్రిళ్ళు పొలంలోకి వెళ్లి రైతులు మోకాలి వరకు రక్షణ కల్పించేలా ఉన్న బూట్లు ధరించాలి, టార్చ్ లైట్ లు లేదా లాంతరు తప్పక వెంటనే తీసుకెళ్లాలి.
8. చేతిలో ఉన్న కర్రకు గజ్జలు కట్టి పొలం గట్లపై కొడుతూ వెళ్లాలి.
9. పొలంలో బురద మడుల్లో పనిచేసే వారు జాగ్రత్తగా ఉండాలి.
10. వర్షాకాలంలో ప్రజలు ఆరు బయట నేలపై అసలు నిద్రించకూడదు.
పాము కాటుకు గురైన వ్యక్తిని సకాలంలో ఆసుపత్రికి తరలిస్తే బ్రతికించవచ్చు

### రామారెడ్డి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం...!
వైద్యాధికారి డాక్టర్ సురేష్...!



పాము కాటు గురైన వ్యక్తిని, అతని కుటుంబ సభ్యులు సకాలంలో సమీపంలోని ఆసుపత్రికి తీసుకువస్తే సరైన చికిత్స చేసి బతికించవచ్చు. కానీ ప్రజలు అలా చేయకుండా నాటు వైద్యం పేరిట అటు ఇటు తిప్పి పరిస్థితి విషమించిన తర్వాత ఆస్పత్రికి తీసుకువస్తారు. దీనివల్ల సదరు వ్యక్తికి విషం శరీరమంతా పాకి పరిస్థితి చేజారిపోతుంది. కనుక పాము కాటు గురైన వ్యక్తికి మనోధైర్యాన్ని కల్పించి, నడిపించకుండా ఏదైనా వాహనంపై తొందరగా సమీపంలోని ఆసుపత్రికి తీసుకువెళ్లాలి. వర్షాకాలన్ని దృష్టిలో ఉంచుకొని రైతులు, ప్రజల సంక్షేమం కోసం పాముకాటుకు అవసరమైన విరుగుడు మందులు అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో

# సీఎం రేవంత్ రెడ్డికి కండువా కప్పి స్వాగతం పలికిన ఎమ్మెల్యే మదన్మోహన్ రావు

--నూతన వధూవరులను ఆశీర్వదించిన సీఎం రేవంత్ రెడ్డి
--హాజరైన ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్మోహన్ రావు





**సదాశివనగర్, ఆగస్టు 16 (ప్రజాజ్యోతి)** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసిన ఎల్లారెడ్డి అసెంబ్లీ ఎమ్మెల్యే మదన్మోహన్ రావు. శాలువా కప్పి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి. ని స్వాగతం పలికారు. ఆదివారం జుక్కల్ శాసనసభ్యులు తోట లక్ష్మీకాంతారావు. కుమార్తె వివాహ విందు కార్యక్రమానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. అనంతరం ముఖ్యమంత్రితో మదన్ మోహన్ రావు. మర్యాదపూర్వకంగ ఎల్లారెడ్డి అసెంబ్లీ అభివృద్ధి పనులపై చర్చించారు. కార్యక్రమంలో టిపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్. మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి. బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి. జహీరాబాద్ ఎంపీ సురేష్ షెట్కర్. ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ. కలెక్టర్ ఆశిష్ సంగవ్వన్. ఎస్పీ రాజేష్ చంద్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# బోధన్ లో ఘనంగా అనంత లక్ష్మీనారాయణ స్వామి కల్యాణం...





**ప్రజాజ్యోతి బోధన్ ఆగస్టు 16..** బోధన్ పట్టణంలోని బురుడుగల్లీలో గల శ్రీశ్రీశ్రీ అనంత లక్ష్మీనారాయణ స్వామి ఆలయంలో శ్రావణ మాసం సందర్భంగా ఆదివారం స్వామివారి కల్యాణ మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఉదయం నుంచి ఆలయంలో ప్రత్యేక పూజలు,హోమం,యాగం, గోపూజ తదితర కార్యక్రమాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.మధ్యాహ్నం భక్తుల కోసం అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. సాయంత్రం స్వామివారికి పల్లకి సేవ నిర్వహించారు .ఈ సందర్భంగా భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. కార్యక్రమంలో గమరపేట శంకర్,చక్రి,లింగం,వెంకట్, ప్రవీణ్,ప్రసాద్,భాస్కర్, అక్షయ్,ప్రశాంత్,వినోద్, విగ్నేష్,నితిన్,యశ్వంత్, ప్రణయ్,శివకుమార్,కార్తీక్, సిద్ధు,శివ చరణ్,అజయ్ నందు,కిట్టు,వినోద్ తదితరులు పాల్గొన్నారు.

# స్వతంత్ర దినోత్సవం సందర్భంగా ఒకటో వర్డ్ కౌన్సిలర్ లక్ష్మీ రామ్మూర్తి జాతీయ జెండాను ఎగురవేశారు....





**ప్రజా జ్యోతి రిపోర్టర్ మోహన్ బోధన్ ఆగస్ట్ 15..** బోధన్ పట్టణంలోని ఆచంపల్లి ఒకటో వార్డు కౌన్సిలర్ లక్ష్మీ రామ్మూర్తి గారి ఆధ్వర్యంలో జాతీయ జెండాను ఎగరవేశారు.. 80వ. స్వతంత్ర దినోత్సవం సందర్భంగా జాతీయ గీతాన్ని ఆలపించి ప్రైమరీ స్కూల్లో చదువుతున్న విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు అలాగే కౌన్సిలర్ మాట్లాడుతూ విద్యార్థులు భవిష్యత్తులో ఉద్యోగాలు సంపాదించాలని నేటి బాలలే రేపటి పౌరులుగా మనసుతో మాటల్లో మాట్లాడడం జరిగింది ప్రతి ఒక్క విద్యార్థికి అరటి పళ్ళు చాక్లెట్లు పంచడం జరిగింది ఈ స్వతంత్ర దినోత్సవ కార్యక్రమానికి ప్రైమరీ స్కూల్ హెడ్మాస్టర్ అంగన్వాడి టీచర్లు మాజీ సర్పంచ్ బంటు సాయిలు మాజీ ఎంపిటిసి సురేందర్ గౌడ్ మరియు తదితరులు పాల్గొన్నారు

# బయో దందా

-మొదటిపేజీ తరువాయి
థియేటర్లలో పోగుపడే మాంసం ముద్దలను సైతం బయట చెత్తలో పడేస్తున్నారు. బయోవేస్ట్‌ను సకాలంలో సేకరించేందుకు నగరపాలిక పారిశుద్ధ్య సిబ్బంది రావడం లేదు. తాము అడిగినన్ని డబ్బులు ఇవ్వడం లేదనే సాకుతో కొద్దిరోజుల పాటు కనిపించకుండా పోతున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. డంపింగ్ యార్డుకు చెత్త తరలించే సమయంలో ఆసుపత్రులు, ల్యాబ్‌లు, డయాగ్నస్టిక్ కేంద్రాల నుంచి వెలువడే హానికర వ్యర్థాలను గుర్తిస్తున్న కార్మికులు.. తమ ఆరోగ్యంపై ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇందుకు కారణమైన కొందరు ఆసుపత్రుల నిర్వాహకులను జవాన్లు, పారిశుద్ధ్య పర్యవేక్షకులు డబ్బులు డిమాండ్ చేస్తున్నారు. జరిమానా పేరుతో బెదిరిస్తున్నారు.

# మొక్కుబడి నోటిఫికేషన్లు!

## ఉద్యోగ నియామకాల్లో చిత్తశుద్ధి ఏది?

**నెరవేరని ఏడాదిలో 2లక్షల ఉద్యోగాల భర్తీ**

**కేసీఆర్ ఇచ్చిన ఉద్యోగాలకే రేవంత్ రెడ్డి ప్రచారం**

**కాంగ్రెస్ ప్రభుత్వ తీరుపై మండిపడుతోన్న ఆశావాహులు**

**ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలో 2లక్షల మంది నిరుద్యోగులు**

**నిజామాబాద్ :** ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేస్తామంటూ గొప్పలు చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం మాటలు విని నిరుద్యోగులు ఇప్పుడు విలవిల్లాడుతున్నారు. ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ, రేవంత్ రెడ్డి మాటలు విని నమ్మి మోస పోయామంటూ లబోదిబో మంటున్నారు. కేసీఆర్ పాలనలో వేలాది ఉద్యోగ నోటిఫికేషన్లు జారీ అయ్యాయి. టీజీపీఎస్సీ, పోలీస్ రిక్రూట్‌మెంట్ బోర్డు ద్వారా అనేక ఉద్యోగాలు భర్తీ అయ్యాయి. ఎంతో మందికి పారదర్శకంగా ఉద్యోగాలు దక్కాయి. పేద, మధ్య తరగతి వర్గాలకు చెందిన ఎంతో మంది ఉద్యోగాల్లో చేరి విధులు నిర్వహిస్తున్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వంపై లేనిపోని ఆరోపణలు గుప్పించి నిరుద్యోగులను కాంగ్రెస్ పార్టీ రెచ్చగొట్టింది. 2023 అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఆంధ్రా మీడియాను అడ్డం పెట్టి అసత్య ప్రచారాలకు తెర లేపింది. కుట్రలు, కుతంత్రాలతో పాటుగా గత సర్కారుపై లేనిపోని అపవాదులు అంటగట్టి యువతను వ్యతిరేకంగా మార్చింది. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ఏడాదిలో 2లక్షల ఉద్యోగాలిస్తామంటూ నమ్మబలికి ఓట్లను కొల్లగొట్టారు. దాదాపుగా 31 నెలలు దాటుతోన్న ఉద్యోగ నోటిఫికేషన్లకు దిక్కూ దివానా లేకుండా పోయింది. నిరుద్యోగులు ఉద్యమ బాట పట్టడంతో వందల ఖాళీలు ఉన్న చోట కేవలం అరకొర పోస్టులతో నోటిఫికేషన్లు ఇచ్చి మమ అనిపించే ప్రయత్నం జరుగుతోంది. మొక్కుబడిగా ఏదో చేస్తున్నట్లుగా కాంగ్రెస్ ప్రభుత్వం బిల్డప్ ఇస్తూ నిరుద్యోగులను వంచనకు గురి చేస్తోంది. ఇదంతా గమనిస్తోన్న యువత తీవ్ర స్థాయిలో రేవంత్ సర్కారుపై మండిపడుతున్నారు.

**కంటితుడుపుగా ఉద్యోగాలు...**

పోలీస్ శాఖలో మొత్తం 20వేల ఖాళీలు ఉన్నట్లుగా గత డీజీపీ శివధర్ రెడ్డి అధికారికంగా ప్రకటించారు. ఫలితంగా నిరుద్యోగులు భారీ ఉద్యోగ నియామకాల కోసం ఎదురు చూస్తున్నారు. రెండున్నరేళ్లుగా ఒక్క నోటిఫికేషన్ వేయకుండా తాత్సారం చేస్తూ వస్తోన్న రేవంత్ రెడ్డి ప్రభుత్వం కంటి తుడుపు చర్యగా 7వేల ఉద్యోగాలకు నోటిఫికేషన్లు జారీ చేసింది. పోలీస్, జైళ్ల శాఖ, అగ్నిమాపక శాఖల్లో ఖాళీల భర్తీకి




వేర్వేరుగా ఉద్యోగ నియామక ప్రకటనలు ఇచ్చారు. రాష్ట్ర వ్యాప్తంగా 20వేల పోలీస్ ఉద్యోగాల భర్తీకి నిరుద్యోగ యువత రోడ్డు ఎక్కి ఆందోళనలు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వ మోసపూరిత హామీలు, ప్రకటనలపై కన్నెర్ర చేశారు. అయినప్పటికీ తూతూ మంత్రంగా ప్రకటనలతోనే ప్రభుత్వం సరిపెట్టింది. సివిల్, ఏఆర్, రిజర్వ్ విభాగాల్లో ఎస్సై, కానిస్టేబుల్ భర్తీ ప్రక్రియను చేపడుతున్నారు. నిజామాబాద్ పోలీస్ కమిషనరేట్, కామారెడ్డి జిల్లా పరిధితో పాటుగా ఎస్సై స్థాయి జోనల్ స్థాయి పోస్టులను విభజిస్తే మనకు దక్కుతున్న పోస్టుల సంఖ్య అత్యంత స్వల్పంగా ఉన్నాయి.

నిజామాబాద్ పోలీస్ కమిషనరేట్‌లో కేవలం 122, కామారెడ్డిలో 42(లోకల్ రిక్రూట్‌మెంట్‌లో 2 పోస్టులు కలుస్తున్నాయి) సివిల్ కానిస్టేబుల్ పోస్టులు ఖాళీ చూపించారు. ఏఆర్ కానిస్టేబుల్ పోస్టులు నిజామాబాద్ కమిషనరేట్‌కు 54, కామారెడ్డికి 24(లోకల్ రిక్రూట్‌మెంట్‌లో 1 పోస్టు కలుస్తోంది) మాత్రమే చూపించారు. ఎస్సై ఉద్యోగాల కోసం ఎదురు చూస్తున్న వారిపై రేవంత్ ప్రభుత్వం నీళ్లు చల్లింది. సివిల్ ఎస్సై ఏఆర్ ఎస్సై, స్టేషన్ ఫైర్ ఆఫీసర్ పోస్టులు బాసర జోన్‌లో 36, రాజన్న జోన్‌లో కేవలం 39 చూపించారు. టీజీఎస్పీ ఎస్సై బాసర జోన్‌లో 1, డిప్యూటీ జైలర్ 2 మాత్రమే వచ్చాయి. రాజన్న జోన్‌లో టీజీఎస్పీ ఎస్సై 2, డిప్యూటీ జైలర్ 2 పోస్టులు మాత్రమే ఉన్నాయి. మెకానిక్, డ్రైవర్లు, ఇతరత్రా ఉద్యోగాలు ఒకట్రెండు తప్పా ఉమ్మడి జిల్లాకు ఒనగూరిన లాభమే లేదు. ఉద్యోగ నియామకాల విషయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు, ఎమ్మెల్యేల మాటలకు వారి చేతలకు పొంతనే లేదనడానికి పోలీస్ రిక్రూట్‌మెంట్ ఉదాహారణగా నిలుస్తోంది.

**మొక్కుబడి నోటిఫికేషన్లు..**

కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటైన తర్వాత పూర్తి స్థాయిలో ఉద్యోగ నోటిఫికేషన్లు పత్తా లేకుండా పోయింది. కేసీఆర్ హయాంలో నోటిఫికేషన్లు జారీ చేసి, దరఖాస్తులు స్వీకరించి, పరీక్షలు నిర్వహించిన వాటికి కేవలం ఫలితాలు ప్రకటించి నియామక పత్రాలను ఈ ప్రభుత్వం ఇచ్చింది. బీఆర్ఎస్‌కు పేరు రావొద్దనే ఉద్దేశంతో నియామక పత్రాలను స్వయంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అందించారు. ఎల్బీ స్టేడియంలో ప్రత్యేకంగా కార్యక్రమాలను వివిధ దఫాలుగా నిర్వహించి ఆర్భాటంగా ప్రకటనలు ఇచ్చారు. ఆ తర్వాత పదుల సంఖ్యలో పోస్టులతో నోటిఫికేషన్లు ఒకట్రెండు మాత్రమే వచ్చాయి. రెండేళ్లుగా ఒక్కటంటే ఒక్క ఉద్యోగానికి నోటిఫికేషన్ జారీ కాలేదు. గ్రూప్ 1, గ్రూప్ 2, గ్రూప్ 3, గ్రూప్ 4 నియామకాలకు నోటిఫికేషన్ జారీ కాలేదు. వీటికి సంబంధించిన నియామక ప్రక్రియ కేసీఆర్ పాలనలోనే 90శాతం పూర్తైంది. ఆ తర్వాత గ్రూప్స్ నోటిఫికేషన్లు విడుదల చేయకపోగా నిరుద్యోగులకు కపట ప్రకటనలతో నిత్యం తప్పుదారి పట్టించే విధంగా కాంగ్రెస్ సర్కారు కుటిల యత్నాలకు ప్రయత్నిస్తుండటం విడ్డూరంగా మారింది. రెండున్నరేళ్లు దాటుతున్నప్పటికీ రేవంత్ రెడ్డి మాటలు నెరవేరక పోవడంతో యువత ఆగ్రహంతో ఉన్నారు. ఇప్పటికే ఆందోళన బాట పట్టి ఉద్యమాలు చేస్తుండటంతో పోలీసులను అడ్డం పెట్టి అణచివేసేందుకు ప్రయత్నిస్తున్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వ తీరును ఎండగడుతూ నిరుద్యోగులు పెద్ద ఎత్తున ఆందోళన చేస్తున్నారు. ఏడాదిలోనే 2లక్షల ఉద్యోగాలు ఇస్తామని చెప్పిన రేవంత్ రెడ్డి మాటలను గుర్తు చేస్తూ రోడ్డు ఎక్కుతున్నారు. ఇచ్చిన మాటను నెరవేర్చాలని కోరుతున్నారు.

# మూసీ ఈఐఏలో సర్కార్ దాగుడుమూతలు

ప్రజాభిప్రాయానికి పాతర

మూసీ పునర్జీవం పేరిట కాంగ్రెస్ సర్కార్ ప్రజాభిప్రాయానికి పాతరేసింది. ప్రజా ఆకాంక్షలకు తూట్లు పొడుస్తున్నది. మూసీ ప్రాజెక్టు పర్యావరణ అనుమతుల ప్రక్రియలో ప్రజాస్వామ్య విధానాలు, పర్యావరణ నిబంధనలను బేఖాతరు చేస్తూ రాష్ట్రస్థాయి నిపుణుల మూల్యాంకన కమిటీ(ఎస్ఈఏసీ) నిర్ణయాలు తీసుకోవడంపై పర్యావరణవేత్తలు, ప్రజా సంఘాలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి. ఇక అందరి అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకునేందుకు సబ్ కమిటీని ఏర్పాటు చేశామంటూ నమ్మించిన కాంగ్రెస్ ప్రభుత్వం.. ప్రజాసంఘాలు, పర్యావరణ, సామాజిక కార్యకర్తలు, పౌరుల నుంచి వచ్చిన సూచనలు, సలహాలను బుట్టదాఖలు చేసి చోద్యం చూస్తున్నది.

మూసీ ప్రక్షాళనకు సంబంధించి డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అధ్యక్షతన, మంత్రులు శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్ సభ్యులుగా ప్రత్యేక సబ్ కమిటీని రాష్ట్ర ప్రభుత్వం మార్చి 23, 2026న ఏర్పాటు చేసింది. ఈ కమిటీకి సైంటిస్ట్ ఫర్ పీపుల్, మూసీ జన్ ఆందోళన్, సేవ్ మూసీ, తెలంగాణ జేఏసీ, హ్యూమన్ రైట్స్ ఫోరం, ఎన్విరాన్‌మెంట్ జస్టిస్ ఫోరం, పీపుల్స్ కమిటీ ఫర్ మూసీ రివర్ రిజువనేషన్‌తోపాటు వందలాది మంది నగరపౌరులు ఈమెయిల్స్, లిఖితపూర్వక వినతుల ద్వారా నివేదికలను అందించాయి. కానీ ఎస్ఈఏసీ మినిట్స్‌లో మాత్రం జూలై 15 వరకు తమకు 12 వినతులు మాత్రమే వచ్చాయని పేర్కొనడం ఇప్పుడు ఆందోళన కలిగిస్తున్నది. పలు వర్గాల నుంచి వచ్చిన వినతులు, విజ్ఞప్తులు ఏమైనట్లని ప్రజా సంఘాలు ప్రశ్నిస్తున్నాయి. సైంటిఫిక్ నివేదికలు, అభ్యంతరాలను ఎందుకు పరిగణనలోకి తీసుకోలేదని, తమ అభిప్రాయాలను బుట్ట దాఖలు చేయడంపై ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి.

**మాటలతో బురిడి... అభిప్రాయాలకు గండి**

ఎస్ఈఏసీ సమావేశంలో ప్రాజెక్టు ప్రతిపాదకులు ఇచ్చిన



అభిప్రాయాలను సావధానంగా పట్టించుకున్న కాంగ్రెస్ పెద్దలు..సబ్ కమిటీకి ప్రజా సంఘాలు, పౌర సమాజం ఇచ్చిన అభిప్రాయాలకు గండికొట్టిందని స్పష్టం అవుతున్నది. కానీ ప్రజల అభ్యంతరాలు, అభిప్రాయాలకు ప్రాధాన్యత ఉంటుందని, అందరి ఆమోదంతోనే ప్రాజెక్టును చేపడతామంటూ మాటలతో చివరకు బురిడీ కొట్టించింది. చివరకు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్‌ను ప్రజా సంఘాల ప్రతినిధులు కలిసినప్పుడు కూడా అందరీ సూచనలకు గౌరవం ఉంటుందని ఇచ్చిన హామీని కూడా మూసీ మురుగులో కలిపారంటూ మండిపడుతున్నారు. ప్రజాభిప్రాయాన్ని ప్రతిబింబించాల్సిన సబ్‌కమిటీనే, అభిప్రాయాలను బుట్టదాఖలు చేసినప్పుడు... ఇక ఆ కమిటీని ఎందుకు ఏర్పాటు చేసినట్లు? జనాల దృష్టిని మళ్లించడానికి ఆడిన నాటకమా? అని పౌరులు ప్రశ్నిస్తున్నారు.

**పర్యావరణ అమనుతులను తిరస్కరించాలి**

మూసీ నది తీర ప్రాంతం, మౌలిక వనరులు, ప్రజా ధనంతో ముడిపడి ఉన్న ఈ ప్రాజెక్టుపై సమగ్ర ప్రజాభిప్రాయ సేకరణ జరగకుండా ఇచ్చిన సిఫార్సులను తక్షణమే రద్దు చేయాలి. రాష్ట్ర స్థాయి పర్యావరణ ప్రభావ అంచనా ప్రాధికార సంస్థ ఎట్టి పరిస్థితుల్లోనూ మూసీ రివర్ ఫ్రంట్ డెవలప్‌మెంట్‌కు ఇచ్చిన పర్యావరణ అనమతులను కూడా తిరస్కరించాలి. ప్రజల నుంచి సేకరించిన వినతులు, అభిప్రాయాలను తక్షణమే పబ్లిక్ డొమైన్‌లో ఉంచాలి. బహిరంగ విచారణ తర్వాతే ఈ ప్రక్రియలో ప్రభుత్వం ముందడుగు వేయాలి. ప్రజా అభిప్రాయాలను కాలరాసిన చర్యలను ఉపేక్షించేది లేదు.

## వాహనదారులకు చుక్కలు చూపిస్తున్న పోలీసులు

**ఉదయం చలాన్ల వసూళ్లు..**

**సాయంత్రం డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు**

**రంగారెడ్డి :** జిల్లా లో వాహనదారులకు పోలీసులు చుక్కలు చూపిస్తున్నారు. నూతనంగా ఏర్పడిన ఫ్యూచర్‌సిటీ కమిషనరేట్ పరిధిలో వాహనదారులు రోడ్డెక్కాలంటేనే వణుకుతున్నారు. ఓ పక్క ట్రాఫిక్ పోలీసులు.. మరో పక్క లా అండ్ ఆర్డర్ పోలీసులు తనిఖీల పేరుతో బెంబేలెత్తిస్తున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం చలాన్ల ద్వారా వాహనదారులను ముక్కుపిండి వసూళ్లు చేయాలని ఆదేశించడంతో ట్రాఫిక్ పోలీసులు ఉదయం చలాన్లు వసూలు చేస్తూ.. సాయంత్రం డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహిస్తున్నారు. రోడ్లపైకి వచ్చిన వాహనాలు, అక్రమ పార్కింగ్, హెల్మెట్, పొల్యూషన్, డ్రైవింగ్ లైసెన్స్, ఇన్సూరెన్స్ వంటివి లేకుంటే పెద్ద ఎత్తున చలాన్లు వేస్తున్నారు. మరోవైపు లాండ్ ఆర్డర్ పోలీసులూ డాక్యుమెంట్ల తనిఖీల పేరుతో మరోవైపు చలాన్లు బాదుతున్నారు. జిల్లా పరిధిలో హైదరాబాద్-విజయవాడ, హైదరాబాద్-నాగార్జునసాగర్, హైదరాబాద్-శ్రీశైలం, హైదరాబాద్-బెంగళూరు, హైదరాబాద్-బీజాపూర్ ప్రధాన రహదారులున్నాయి. ఈ రోడ్లలో ప్రతిరోజూ ఉదయం, సాయంత్రం వేళల్లో పోలీసులు వాహనాలు, డ్రంక్‌డ్రైవ్ తనిఖీలు నిర్వహించి చలాన్లు వసూలు చేస్తున్నారు. ఈ రహదారుల్లో ప్రయాణమంటేనే వాహనచోదకులు ఇబ్బందిపడుతున్నారు. ఈ రోడ్లలో ప్రతిరోజూ వాహనాలతో ఎప్పుడు రద్దీగా ఉండి ట్రాఫిక్ సమస్య తలెత్తుతున్నా ట్రాఫిక్ పోలీసులు మాత్రం పట్టించుకోవడంలేదని పలువురు మండిపడుతున్నారు. చలాన్ల వసూలుపై ఉన్న శ్రద్ధ.. ట్రాఫిక్‌ను క్లియర్ చేయడంపై లేదా అని ప్రశ్నిస్తున్నారు. ఫ్యూచర్‌సిటీ కమిషనరేట్ పరిధిలోని



పలు రహదారుల్లో వాహనదారులు రోడ్డెక్కితే ట్రాఫిక్ పోలీసులు ఏదో పేరుతో చలాన్లు వేస్తున్నారని వాపోతున్నా రు. ముఖ్యంగా సాగర్ రహదారిలోని తుర్కయాంజాల్, బొంగుళూరు, మంగల్‌పల్లి, ఇబ్రహీంపట్నం, శేరిగూడ, యాచారం, మాల్ ప్రాంతాల్లో షాపింగ్ కాంప్లెక్స్‌లు, వాణిజ్య, వ్యాపార సముదాయా లకు సరైన పార్కింగ్ సౌకర్యం లేదు. దీంతో క్రయవిక్రయాల కోసం వచ్చే వాహనదారులు రోడ్డుపక్కన వాహనాలను నిలిపి లోపలికెళ్లేచ్చే సరికి రూ. ఐదు వందలు, రూ. వెయ్యి, రూ. రెండువేల చలాన్లు విధిస్తున్నారని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**రోజువారీ టార్గెట్ రూ. లక్షల్లోనే..**

కాంగ్రెస్ ప్రభుత్వం ట్రాఫిక్, లా అండ్ ఆర్డర్ పోలీసులకు ప్రతిరోజూ ఆయా ఠాణాల పరిధుల్లో వాహనదారుల నుంచి రూ. లక్షల్లో చలాన్లు విధించటంతోపాటు వసూళ్లు చేయాలని టార్గెట్లు విధించడంతో వారు ఇష్టానుసారంగా వాహనదారుల నుంచి ముక్కుపిండి వసూలు చేస్తున్నారనే ఆరోపణలున్నాయి. తమ టార్గెట్లు పూర్తి చేసేందుకు గ్రామాల్లో వ్యవసాయ పొలాల నుంచి ఇండ్లకెళ్లే ద్విచక్ర వాహనదారులు హెల్మెట్లు ధరించకున్నా చలాన్లు వేస్తున్నారు. ఇదెక్కడి దౌర్భాగ్యమని పొలం వద్దకు వెళ్లేందుకూ హెల్మెట్ ధరించాలా అని ప్రశ్నిస్తే పోలీసులు బెదిరింపులకు పాల్పడుతున్నారని పలువురు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

## ప్రతి సోమవారం మండల స్థాయి ప్రజావాణి

**--ఎంపీడీవో సంతోష్ కుమార్**



**సదాశివనగర్, ఆగస్టు 16 (ప్రజాజ్యోతి)** సదాశివనగర్ మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో ఇకపై ప్రతి సోమవారం మండల స్థాయి ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు ఎంపీడీవో సంతోష్ కుమార్. తెలిపారు. ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 01 గంటల వరకు ప్రజావాణి కొనసాగుతుందని పేర్కొన్నారు. మండల పరిధిలోని ప్రజలు తమ సమస్యలకు సంబంధించి ఏ శాఖకు చెందిన దరఖాస్తులనైనా మండల కార్యాలయంలో అందజేయాలని తెలిపారు . ప్రజల నుంచి స్వీకరించిన దరఖాస్తులను సంబంధిత శాఖల అధికారులకు పంపించి సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు. స్వీకరించిన ప్రతి దరఖాస్తును ఆన్‌లైన్‌లో నమోదు చేయనున్నట్లు చెప్పారు.ప్రజలు నేటి నుండి ప్రతి సోమవారం ప్రజావాణి కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకుని తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావాలని ఎంపీడీవో సంతోష్ కుమార్. తెలిపారు.

## ఆగమేఘాల మీద మరమ్మతులు

**తప్పును కప్పిపుచ్చుకునేందుకు కాంగ్రెస్ ప్రభుత్వ ప్రయత్నం**

**చేపట్టిన నెల రోజులకే నిర్మాణాలు కుంగిపోవడంపై గుంభనం**

**ఏన్కూరు వద్ద సీతారామ లింక్ కాలువ సైడ్ బర్మ్‌లకు రిపేర్లు**

**వైరా :** ఏన్కూరు వద్ద కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన సీతారామ ప్రాజెక్టు వైరా లింక్ కాలువ సైడ్ బర్మ్స్.. నిర్మాణం పూర్తయిన నెల రోజులకే కుంగిపోవడం సర్వత్రా చర్చనీయాంశమైంది. ఈ విషయంపై గుంభగనంగా ఉంటున్న రేవంత్ సర్కారు.. ఆగమేఘాల మీద మరమ్మతు పనులు చేపట్టింది. వెంటనే యంత్రాలను రంగంలోకి దింపి రిపేర్లు చేసింది. అయితే, కాళేశ్వరం ప్రాజెక్టులోని మేడిగడ్డ బరాజ్ వద్ద ఒక్క పిల్లర్ కూలినందుకే.. మొత్తం కాళేశ్వరమే కూలేశ్వరమైందంటూ అబద్ధాలను విస్తృతంగా ప్రచారాలు చేసిన కాంగ్రెస్.. ఇప్పుడు సీతారామ లింక్ కాలువ సైడ్ బర్మ్స్ నిర్మించిన నెల రోజులకే కుంగిపోయి వరదలో కొట్టుకుపోవడంపై ఏమి సమాధానం చెబుతుందన్న ప్రశ్నలు వెల్లువెత్తున్నాయి. ఈ క్రమంలో తన తప్పును కప్పిపుచ్చుకునేందుకు విశ్వప్రయత్నాలు మొదలుపెట్టిన కాంగ్రెస్ సర్కారు.. ఆగమేఘాల మీద మరమ్మతులు చేసింది. ఈ పనులను చూసి ముక్కున వేలేసుకోవడం స్థానిక రైతుల వంతైంది.

**నిర్మాణం పూర్తయిన నెల రోజుల్లోనే..**

ఉమ్మడి ఖమ్మం జిల్లాను సస్యశ్యామలం చేసేందుకు గత కేసీఆర్ ప్రభుత్వం భద్రాద్రి జిల్లా బీజీ కొత్తూరులో సీతారామ ప్రాజెక్టును చేపట్టింది. గత బీఆర్ఎస్ ప్రభుత్వ పదవీకాలం పూర్తయ్యే నాటికి ప్రాజెక్టు పనులను 80 శాతం పూర్తిచేసింది. ఇంతలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ తొలుత ఆ ప్రాజెక్టును నిర్లక్ష్యం చేసింది. ఆ తరువాత ఖమ్మం జిల్లాకు చెందిన ముగ్గురు మంత్రులు ప్రాజెక్టు నీళ్లపై కన్నేశారు. వాటిని తమ ప్రాంతాలకు తరలించుకునే కుట్రలకు తెరలేపారు. నీటిని మొదట నిర్దేశించుకున్న విధంగా కాకుండా తమ సొంత ఆలోచనలతో వినియోగించేందుకు పూనుకున్నారు. ఇందుకోసం ప్రధాన కాలువలకు లింక్ కెనాళ్లు నిర్మించిన సీతారామ కాలువ ద్వారా గోదావరి నీటిని మళ్లించాలని చూశారు. ఈ క్రమంలోనే ఖమ్మం జిల్లా ఏన్కూరు వద్ద సీతారామ ప్రధాన కాలువకు అడ్డుగా రాజీవ్ లింక్ కెనాల్ పేరిట రూ.72 కోట్లతో ఓ కాలువను నిర్మించారు. దీని ద్వారా గోదావరి నీటిని వైరా రిజర్వాయర్‌కు తరలించాలని, అక్కడి నుంచి నాగార్జున సాగర్ ఆయకట్టుకు అందించాలని చూశారు. అయితే, ఈ కాలువ నిర్మాణంలో భాగంగా ఏన్కూరు వద్ద నెల రోజుల క్రితం లింక్ కెనాల్ సైడ్ బర్మ్స్ నిర్మించారు. తాజాగా శుక్రవారం అవి కుంగిపోయాయి.

## గోదావరి జలాలు అందించాలని బీఆర్ఎస్ భారీ ధర్నా

**బచ్చన్నపేట :** వరంగల్ జిల్లా బచ్చన్నపేట మండలానికి గోదావరి జలాలను వెంటనే అందించాలని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ఆదివారం రైతులు ధర్నా, రాస్తారోకో నిర్వహించారు. సాగునీరు అందక పంటలు ఎండిపోతున్నాయని, పెట్టుబడులు పెట్టిన రైతులకు నష్టం వాటిల్లే పరిస్థితి ఏర్పడిందని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. వర్షాలపై ఆధారపడి వ్యవసాయం చేయడం కష్టంగా మారిందని, గోదావరి జలాలు అందితే మండలంలోని వేలాది ఎకరాలకు సాగునీటి భరోసా కలుగుతుందని తెలిపారు. నీటి కోసం ఎదురుచూస్తూ రోజులు గడుస్తున్నా అధికారులు స్పష్టమైన చర్యలు తీసుకోవడం లేదని మండిపడ్డారు. నీరు వస్తేనే పంటలకు భరోసా బచ్చన్నపేట మండల రైతాంగానికి గోదావరి జలాలు అత్యంత కీలకమని నాయకులు పేర్కొన్నారు. నీటి మళ్లింపు, సరఫరాలో ఏర్పడుతున్న సమస్యలను పరిష్కరించి చివరి ఆయకట్టు వరకు నీరు చేరేలా చూడాలని డిమాండ్ చేశారు. మండలానికి గోదావరి జలాలు రాకుండా అడ్డుకుంటున్న వ్యక్తులకు కొందరు ఇరిగేషన్ అధికారులు వంతపాడుతున్నారని బీఆర్ఎస్ నాయకులు సర్పంచుల ఫోరం జిల్లా మాజీ ఉపాధ్యక్షులు గంగం సతీష్‌రెడ్డి , ఫోరం మండల అధ్యక్షుడు ఫిరోజ్ ఆరోపించారు. గోదావరి జలాల కోసం చేపట్టిన ధర్నాకు రైతులు, నాయకులు పెద్ద సంఖ్యలో తరలిరావడంతో బచ్చన్నపేట ప్రధాన రహదారిపై భారీగా ట్రాఫిక్ జాం ఏర్పడింది. ధర్నాలో సర్పంచులు మదికుంట రాధ, జిల్లాల భాస్కర్‌రెడ్డి, మహమ్మద్ ఆజాం, ఆరే రవికుమార్, పోతుల వెంకటేష్, కోడూరి స్వర్ణలత, శివకుమార్, పెరబోయిన కళ్యాణి, పరుశురాములు, నూకల కల్పన, రాజిరెడ్డి, నేల కవిత, మురళి, బచ్చన్నపేట ఉపసర్పంచ్ బైరి రజిత-వెంకటేష్ మాజీ ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు దూడల కనకయ్య, మాజీ కోఆప్షన్ సభ్యుడు షబ్బీర్, బీఆర్ఎస్ నాయకులు , రైతులు పాల్గొన్నారు.

## కోట్లలో పేరుకుపోయిన బకాయిలు

**చెల్లించాలని ఒత్తిడి తెస్తున్న అధికారులు**

**15వ ఆర్థిక సంఘం నిధులు మౌలిక వసతులకే సరి..**

**ఎస్ఎఫ్‌సీ ఫండ్స్ రాక సర్పంచ్‌ల ఇబ్బందులు**

**బిల్లుల చెల్లింపునకు ప్రత్యేకంగా డబ్బులు కేటాయించాలని డిమాండ్**

**ఒక్క హనుమకొండ జిల్లాలోనే 6 నెలల బకాయిలు రూ. 32.06 కోట్లు**

**హనుమకొండ :** ఇప్పటికే నిధుల కొరతతో కొట్టుమిట్టాడుతున్న పంచాయతీలకు కరెంట్ షాక్ తగిలింది. విద్యుత్ బకాయిలు భారంగా మారాయి. 2026 జనవరి నుంచి జూలై వరకు గ్రామపంచాయతీల విద్యుత్ బిల్లులు చెల్లించాలని పంచాయతీరాజ్ శాఖ అధికారులు ఆదేశాలు జారీ చేయడంతో కార్యదర్శులు తలలు పట్టుకుంటున్నారు. సర్కారు నుంచి జీపీల అభివృద్ధికి రావాల్సిన రాష్ట్ర ఆర్థిక సంఘం(ఎస్ఎఫ్‌సీ) నిధులు మూడు, నాలుగేళ్లుగా ఇవ్వకుండా కరెంటు బిల్లులు కట్టాలంటే ఎక్కడి నుంచి తెచ్చికట్టాలని సర్పంచ్‌లు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే గ్రా మాల్లో అభివృద్ధి కుంటుపడిందని, కనీస వసతుల కల్పనకు సైతం డబ్బులు లేవని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. 15వ ఆర్థిక సంఘం (కేంద్రం) నుంచి వస్తున్న నిధులతో పంచాయతీలను నెట్టుకొట్టుస్తున్నామని, ఇవి కూడా పారిశుధ్యం, తాగునీటి సరఫరా, వీధి దీపా లు, క్లోరినేషన్, కార్మికుల వేతనాలు, ట్రాక్టర్ల ఈఎంఐలకే సరిపోవడం లేదని వాపోతున్నారు. చిన్న గ్రామపంచాయతీల పరిస్థితి మరీ అధ్వానంగా ఉందని, సిబ్బందికి కూడా వేతనాలు ఇవ్వలేని పరిస్థితిలో ఉంటే రూ. లక్షల బిల్లులు చెల్లించడం ఎలా సాధ్యమని సర్పంచ్‌లు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం ఎస్ఎఫ్‌సీ నిధులు విడుదల చేయాలని లేదా బిల్లుల చెల్లింపున కు ప్రత్యేకంగా నిధులు కేటాయించాలని సర్పంచ్‌లు డిమాండ్ చేస్తున్నారు.

**ఇంకా పెండింగ్‌లో రూ. 28,87,03,311**

హనుమకొండ జిల్లాలోని 210 గ్రామపంచాయతీల పరిధిలో 2026 జనవరి నెల నుంచి జూలై వరకు మొత్తం రూ. 32,06,89,573లు బకాయిలు పేరుకుపోయాయి. ఇందులో ఇటీవల రూ. 3,19,86,262 చెల్లించగా, రూ. 28,87,03,311 పెండింగ్ ఉన్నాయి. అయితే కేసీఆర్ ప్రభుత్వ హయాంలో ప్రతి గ్రామానికి సమృద్ధిగా మిషన్ భగీరథ తాగునీరు

# నల్లగొండలో రాక్షస రాజ్యం..
# కమీషన్ల రాజ్యం నడుస్తుంది

నల్లగొండలో రాక్షస రాజ్యం నడుస్తుంది... కమీషన్ల రాజ్యం నడుస్తుందని మాజీ బీఆర్ఎస్ శాసన సభ్యుడు కంచర్ల భూపాల్ రెడ్డి ఆరోపించారు.మంత్రి కోమటి రెడ్డి అండతోనే. అరాచకాలు కొనసాగుతున్నాయన్నారు. నల్లగొండలోని తన నివాసంలో ఏర్పాటు చేసిన ప్రెస్‌మీట్‌లో బీఆర్ఎస్ శాసన సభ్యుడు కంచర్ల భూపాల్ రెడ్డి మాట్లాడుతూ.. సీపీఎం ఆఫీస్ మీద పోలీసుల దౌర్జన్యంపై తీవ్రంగా ఖండించారు. మరో రెండు సంవత్సరాలలో నల్గొండలో ప్రభుత్వ ఆస్తులు అమ్ముతారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్లలో ఒక్కో ఇల్లుకు రూ.3 లక్షల వరకు లంచాలు పుచ్చుకున్నారు. 546 డబులు బెడ్ రూమ్ ల ఇండ్ల నిర్మాణం కేసీఆర్ నాయకత్వంలో చేశాం. స్థానిక డివిజన్‌లో ప్రజల సమక్షంలో డ్రా తీశాం. డ్రాలో పేరు వచ్చిన వారికి మాత్రమే ఉంచాం.431 ఇళ్లకు నాడు డ్రా తీశాం. డీఈవో కార్యాలయం దుప్పల పల్లి నుండి రోడ్డు వెడల్పులో ఇల్లు కోల్పోయిన వారికి హామీ ఇచ్చాం.నాటి కలెక్టర్ ఆధ్వర్యంలో 130 రోడ్డు బాధితులకు సెలక్ట్ చేశాం. నాడు డ్రాలో వచ్చిన వారిలో 150 మందికి కూడా ఇవ్వలేదు.ప్రజల నుండీ వచ్చిన, వినతి పత్రాలను కలెక్టర్ పట్టించుకోలేదు.సీపీఎం నాయకుల కార్యాలయంపై పోలీసుల దాడి అమానుషం సీపీఎం నాయకులను అరెస్ట్ చేసిన ఎస్పైని సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. త్వరలో డీజీపీని కలిసి ఫిర్యాదు చేస్తామన్నారు కంచర్ల భూపాల్ రెడ్డి. త్వరలో డబుల్ బెడ్ రూమ్ ఇండ్లకు తాళాలు వేస్తాం. ఇప్పుడు ఇచ్చిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు అప్రజాస్వామికంమళ్లీ డ్రా తీసి అర్హులకు ఇండ్లు ఇవ్వాల్సిందే.లేకుంటే మా ప్రభుత్వం వచ్చాక అన్ని రద్దు చేసి మళ్లీ డ్రా తీస్తాం.డబ్బులు ఇచ్చినవారు వెంటనే




వసూలు చేసుకోండి లేకుంటే తర్వాత నష్టపోతారని సూచించారు.పట్టణంలో ప్రభుత్వ భూములు కబ్జాలు చేస్తుర్రు.అమృత్ స్కీం కింద నిధులు దుర్వినియోగం. వెంచర్లలో అమృత్ స్కీం సీసీ రోడ్లు వేస్తుర్రు.లతీఫ్ సాబ్ గుట్టకు బఫర్ జోన్ తీయలేదు.రానున్న రోజుల్లో వెంచర్లపై విజిలెన్స్ వేస్తామన్నారు కంచర్ల భూపాల్ రెడ్డి. బీఆర్ఎస్ హయాంలో పార్టీలకు అతీతంగా అభివృద్ధి చేశాం. పట్టణంలో పార్కులు శిథిలావస్థకు చేరాయి. 2040 విజన్‌లో నల్లగొండను అభివృద్ధి చేయండి. ప్రభుత్వ హాస్పిటల్‌లో బీఆర్ఎస్ హయాంలో నెలకు రూ.1000 డెలివరీలు అయ్యే విధంగా అభివృద్ధి చేశాం. నేడు ప్రభుత్వ హాస్పిటల్‌లో వసతులు కరువు. 3600 యువకులకు భవిష్యత్తు ఐటీ టవర్.. రాజకీయ కక్షతోనే ఐటీ టవర్ నిర్లక్ష్యం, నల్గొండ యన్‌జీ కాలేజ్ నిర్మాణం ఆలస్యం చేశారని కంచర్ల భూపాల్ రెడ్డి ఆరోపించారు.

# ఇందిరమ్మ ఇండ్ల విక్రయం..
# సంతలో సరుకులా విక్రయిస్తున్న వైనం

**లబ్ధిదారులు ఒకరైతే.. కట్టుకునేది మరొకరు**

**పెన్‌పహాడ్ :** మండలంలో ఇందిరమ్మ ఇండ్లు సంతలో సరుకులా విక్రయిస్తున్నారు. లబ్ధిదారులు ఒకరైతే.. కట్టుకునేది మరొకరు. దీంతో ఈ పథకం లక్ష్యమే దెబ్బతింటున్నంది. ఈ పథకంలో అర్హులైన వారికి కాకుండా ఇతరులకు లబ్ధి చేకూరడం, ఒకరి పేరున ఉన్న ఇంటిని మరొకరు నిర్మించుకోవడం వంటి చిత్ర విచిత్రాలు జరుగుతున్నాయి. మండల వ్యాప్తంగా ప్రతి గ్రామంలో గ్రామానికి 5 చొప్పున ఇందిరమ్మ ఇండ్లను డబ్బులకు విక్రయిస్తున్నారు. మొదటి విడతలో మండల వ్యాప్తంగా 684 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు కాగా 90 శాతం నిర్మాణం పూర్తి కావొస్తున్నాయి. ఈ పథకం అమలులో పూర్తి పారదర్శకత ఉందంటూ అధికారులు, ప్రజా ప్రతినిధులు చెబుతున్నా అమలులో మాత్రం వాస్తవ విరుద్ధంగా ఉంది.ప్రతి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లు మంజూరైన లబ్ధిదారులు ఇండ్లు మంజూరైనా నిర్మించుకునే స్తోమత లేకపోవడంతో, ఎలాంటి అర్హత లేని వారికి రూ.40వేల నుంచి 50వేల వరకు విక్రయిస్తూ డబ్బులు తీసుకుంటున్నట్లు సమాచారం. విక్రయించిన వారి బ్యాంకు ఖాతాకే డబ్బులు జమ కావడంతో.. ఆ డబ్బును తీసి అమ్మిన వ్యక్తి ఇస్తున్నారు.

**చట్టపరమైన చర్యలు తీసుకుంటారా**

అధికార కాంగ్రెస్ పార్టీ నాయకులు మాత్రం తమ ప్రభుత్వ



హయాంలోనే ఇండ్ల నిర్మాణం చేట్టామని, ఎలాంటి అక్రమాలు జరగలేదని గొప్పలు చెప్పుకుంటున్నారు. ఎవరైనా లబ్ధిదారులు నిబంధనలు ఉల్లంఘించి ఇండ్లను విక్రయించేందుకు ప్రయత్నించినా..ఇతరులు వాటిని కొనుగోలు చేసినా.. ప్రభుత్వం ఆ కేటాయింపులను రద్దు చేసి, తిరిగి స్వాధీనం చేసుకోవాల్సి ఉంటుంది. లబ్దిదారులకు ఇప్పటికే వేరే ఇల్లు ఉన్నట్లు తేలినా, దీన్ని వ్యాపార లావాదేవీలకు ఉపయోగించుకున్నా అర్హత రద్దవుతుంది.

# తొలి విడతకే దిక్కు లేదు..
# మలి విడత ఎట్లా?

**నత్తే సిగ్గు పడేలా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం**
**జిల్లాకు రూ.700 కోట్లకు.. రూ.167 కోట్లు విడుదల**
**ఏడాదిన్నర గడిచినా 16 శాతమే ఇండ్లు పూర్తి**

**సూర్యాపేట :** ఇండ్లు లేని పేదలకు ఇందిరమ్మ ఇండ్లు ఇస్తామని నమ్మబలికిన కాంగ్రెస్ ప్రభుత్వం ఈ స్కీం నత్త సిగ్గు పడే రీతిన కొనసాగుతోంది. తొలి విడతలో జిల్లాకు 14 వేల ఇండ్లకుగాను ఇప్పటి వరకు 16.27 శాతం మాత్రమే పూర్తయ్యాయి. మొత్తం రూ.700 కోట్లు వెచ్చించాల్సి ఉండగా ఇప్పటి వరకు రూ.167 కోట్లు మాత్రమే విడుదలయ్యాయంటే ఏ రీతిన నిర్మాణాలు జరుగుతున్నాయో అర్థం చేసుకోవచ్చు. 2025 జనవరి 26న ప్రారంభించిన ఈ స్కీం ఏడాదిన్నర గడిచినా పైలెట్ ప్రాజెక్టు గ్రామాల్లో అంతంత మాత్రంగా కూడా పూర్తి చేయకపోగా ఇతర గ్రామాల పరిస్థితి అతీగతి లేకపోవడం గమనార్హం. తొలి విడతకే ఇంతటి నిర్లక్ష్యం అలుముకుంటే ప్రభుత్వం ఇటీవల రెండో విడత నియోజకవర్గానికి రెండువేల చొప్పున ఇండ్లను మంజూరు చేస్తామని ప్రకటించడంపై పేద, మధ్య తరగతి వర్గాలు ఇక వీరు ఇచ్చినట్లేనని అసహనం వ్యక్తం చేస్తున్నారు. మాది ఇందిరమ్మ రాజ్యం.. పేదలకు సుపరిపాలన అందించే ప్రజాపాలన తమది అంటూ గొప్పలు చెబుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి అన్ని విషయాల్లో అన్ని వర్గాలను మోసం చేయడం ఆనవాయితీగా వస్తోంది. అన్నింటా విఫలమవుతూ.. ఇచ్చిన హామీల్లో



ఐదుశాతం కూడా పూర్తి చేయకుండా.. స్వర్గీయ ఇందిరాగాంధీ పేరుతో ఇందిరమ్మ ఇండ్లను అర్హులైన పేదలకు నిర్మించి ఇస్తామన్న హామీని అవినీతిమయంగా మార్చారు. గ్రామాల్లో ఇందిరమ్మ కమిటీలు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తూ అర్హులైన పేదలకు పార్టీలకతీతంగా కేటాయించాల్సిన ఇండ్లను అనర్హులకు ఇచ్చారని అనేకసార్లు నిరసనలు వ్యక్తమైన విషయం విదితమే. ఇందిరమ్మ కమిటీ సభ్యులుగా వ్యవహరిస్తున్న వారంతా అధికార పార్టీకి చెందిన వారే కాగా సొంత పార్టీతో పాటు తమ బంధువులనే ఎంపిక చేస్తున్నారని, అడిగినంత డబ్బులు ఇచ్చిన వారికే ఇస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా ఇండ్లు నిర్మాణం చేసుకుంటే రూ.5 లక్షలు ప్రకటించింది. నిర్మాణం పూర్తి చేసిన తరువాత నాలుగు నుంచి ఐదు నెలల్లో పూర్తి చేస్తామని ప్రకటించి 18 నెలలు గడిచినా 16.27 శాతమే పూర్తి చేశారు.

**ఇందిరమ్మ ఇండ్లకు నిధుల లేమి**

జిల్లాలో నిధుల లేమితో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు నత్త నడకన కొనసాగుతున్నాయి. తొలి విడతలో 14 వేల ఇండ్లు మంజూరు చేశారు. ఒక్కో ఇల్లుకు రూ.5 లక్షల చొప్పున రూ.700 కోట్లు వెచ్చించాల్సి ఉంది. ఇప్పటి వరకు ఏమైందో ఏమోగానీ జిల్లాలో కేవలం 7,928 ఇండ్లు మాత్రమే మంజూరు చేశారు. వీటిలో 6,085 ఇండ్లు గ్రౌండింగ్ కాగా 1,843 ఇండ్లకు గ్రీన్ సిగ్నల్ రావాల్సి ఉంది. గ్రౌండింగ్ అయిన వాటిని పరిశీలిస్తే 555 ఇండ్లు బేస్మెట్ లెవల్‌లో ఉండగా 329 ఇండ్లు గోడల నిర్మాణం పూర్తయింది. 2,603 ఇండ్లకు ఆర్‌సీ పూర్తి చేశారు. నిర్మాణం ప్రారంభమైన 18 నెలల్లో కేవలం 2,278 ఇండ్లు పూర్తయి 16.27 శాతంగా నమోదైంది. తొలి విడతదే ఇలా ఉంటే ఇక రెండో విడత ఇందిరమ్మ ఇండ్లు ఇస్తామని ప్రకటించడంపై ప్రజలు నవ్వుకుంటున్నారు. రెండో విడత నియోజకవర్గానికి రెండు వేల చొప్పున ఇండ్లు ఇస్తామని చెబుతుండటం.. అవీ మంజూరుకే పరిమితం తప్ప గ్రౌండింగ్ చేసి డబ్బులు ఇచ్చి నిర్మాణాలు పూర్తి చేయిస్తారా? అనేది ప్రశ్నార్థకంగా మారింది. ఏం జరుగుతుందో వేచి చూడాల్సి ఉంది.

## అభద్రత భావనలో రేవంత్ రెడ్డి
## మాజీ మంత్రి జీవన్ రెడ్డి ఆరోపణ



**రాయికల్ ( జగిత్యాల ) :** డిజిటల్ రేషన్ కార్డుపై బొమ్మ ఉన్నా, లేకున్నా కాంగ్రెస్ రెండు సంవత్సరాలు ప్రభుత్వంలో ఉంటుంది. సీఎంగా రేవంత్ రెడ్డి ఉంటాడో, లేదో అది మాత్రం అధిష్టానం చేతులలో ఉందని మాజీ మంత్రి, బీఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జీవన్ రెడ్డి అన్నారు. రేవంత్ అభద్రత భావనలో ఉన్నాడని ఆరోపించారు. ఆదివారం రాయికల్ పట్టణంలో బీఆర్ఎస్ నాయకులతో కలిసి ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. స్మార్ట్ డిజిటల్ రేషన్ కార్డులపై రేవంత్ రెడ్డి బొమ్మ ఎందుకని ప్రశ్నించారు. తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రవేశపెట్టిన పథకాలను కాంగ్రెస్ ప్రభుత్వం తొలగించేందుకు కుట్ర చేస్తుందని, సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేయకుండా ఆర్భాటాలకే అత్యంత ప్రాధాన్యం ఇస్తున్నారని విమర్శించారు. కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శమని, పేర్కొన్నారు. రైతు బీమాను నిలిపివేయడం , కాళేశ్వరం ప్రాజెక్టు పనుల పునరుద్ధరణ చేపట్టకపోవడాన్ని గమనిస్తే కేసీఆర్ పథకాలను తొలగించే కుట్ర చేస్తున్నారని మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి 33 మాసాలు గడుస్తున్న ఇప్పటివరకు మహిళ లక్ష్మీ పథకం, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఆటో కార్మికులకు నెలకు వెయ్యి రూపాయలు ఇస్తామన్న పథకాలు అమలు చేయడం లేదని వివరించారు. షాదీ ముబారక్, కల్యాణ లక్ష్మి పథకాలను ప్రభుత్వ నిలిపివేసే కుట్ర చేస్తుందని అన్నారు

## మెట్‌పల్లి కార్టూనిస్టుకు బాచి ప్రత్యేక అవార్డు



**మారుతీనగర్(మెట్‌పల్లి) :** ఆంధ్రప్రదేశ్ కార్టూనిస్టుల సంఘం ( ఆకాసం ) ఆధ్వర్యంలో నిర్వహించిన బాచి అవార్డు కార్టూన్ పోటీల్లో మెట్‌పల్లి కార్టూనిస్టు వాసం నాగరాజు గీసిన చిత్రానికి ప్రత్యేక విభాగంలో బాచి అవార్డు దక్కింది. ప్రతి యేట ఆంధ్రప్రదేశ్ కార్టూనిస్టుల సంఘ అధ్యక్షుడు అన్నం శ్రీధర్ బాచి తల్లి భాగ్యవతి స్మారకార్థం బాచి అవార్డు కార్టూన్ పోటీలు నిర్వహిస్తున్నారు. ఈ యేడు బాచి అవార్డు కార్టూన్ పోటీలకు తెలుగు రాష్ట్రాల నుంచి సుమారు 500లకు పైగా కార్టూన్లు వచ్చాయి. ఇందులో 13 కార్టూన్లను ఎంపిక చేయగా తెలంగాణ రాష్ట్రం నుంచి జగిత్యాల జిల్లా మెట్‌పల్లి పట్టణానికి చెందిన వాసం నాగరాజు కార్టూన్‌కు ప్రోత్సాహక బాచి అవార్డు ప్రత్యేక బహుమతి దక్కింది. ఈ మేరకు విజయవాడలోని బాలోత్సవ భవనంలో బార్ కౌన్సిల్ సభ్యులు, ఏపీ హైకోర్టు న్యాయవాది కృష్ణారెడ్డి చేతుల మీదుగా అవార్డు అందుకున్నట్లు కార్టూనిస్టు నాగరాజు తెలిపారు. నాగరాజు ప్రత్యేక బహుమతి పొందడం పట్టణ వాసులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## నిలిచి పోయిన నిర్మాణ పనులు

**బిల్లుల చెల్లింపులో జాప్యం**
**ఇబ్బందుల్లో సింగీతం గ్రామ రైతులు**
**గ్రామశివారులోని వాగు అవతల సాగుభూములు**
**వానొస్తే తెప్పపైనే ప్రయాణం..**
**పట్టించుకోని యంత్రాంగం**



**నిజాంసాగర్ :** మహ్మద్‌నగర్ మండలంలోని సింగీతం గ్రామశివారులో వాగుపై వంతెన నిర్మాణ పనులు అర్ధాంతరంగా నిలిచిపోయాయి. బిల్లుల చెల్లింపులో అంతులేని జాప్యం నెలకొనడంతో మూడేండ్లుగా పనులు ముందుకు సాగడంలేదు. రూ.4.8 కోట్లతో మంజూరైన హైలెవల్ వంతెన నిర్మాణ పనులు పిల్లర్ల దశలోనే నిలిచిపోవడంతో సింగీతం రైతులు, గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వర్షాకాలంలో వాగు దాటలేక సాగు పనులు, రాకపోకలు స్తంభిస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నిలిచిపోయిన పనులు వెంటనే పూర్తిచేయాలని కోరుతున్నారు. మహ్మద్‌నగర్ మండలంలోని సింగీతం గ్రామ శివారులో వాగుపైన హైలెవల్ వంతెన నిర్మాణానికి అప్పటి ప్రభుత్వం 2023లో రూ.4.8 కోట్లు మంజూరు చేసింది. పనులు వెంటనే ప్రారంభించి, పిల్లర్ల నిర్మాణంతోపాటు వాగుకు దిమ్మెల నిర్మాణాలు పూర్తిచేశారు. కానీ పనులకు సంబంధించిన బిల్లుల మంజూరులో జాప్యం నెలకొనడంతో కాంట్రాక్టర్ పనులను మధ్యలోనే నిలిపివేశాడు.

**రైతన్నలకు తప్పని ఇబ్బందులు**

వాగు దాటి అవతల ఒడ్డున నర్సాపూరం, రాఘవపల్లి, రంగాపురం శివారుల్లో 800 ఎకరాల సాగు భూములు ఉన్నాయి. ప్రతి ఏటా వర్షాకాలం వచ్చిందంటే చాలు వాగు దాటి వెళ్లడం, వరద ప్రవాహంలో చిక్కుకోవడం, ప్రాణాలను ఫణంగా పెట్టి పంటలను సాగు చేసే పరిస్థితి నెలకొన్నది. వాగుపై వంతెన నిర్మాణం కోసం నిధులు మంజూరై, మూడేండ్ల క్రితం ప్రారంభించిన పనులు ఇంతవరకూ పూర్తికాకపోవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. ప్రస్తుతం వాగులో నీటి ప్రవాహం ఉండడంతో తెప్పలపై తాడు సాయంతో ప్రాణాలను అరచేతిలో పెట్టుకొని వాగు దాటే పరిస్థితి నెలకొన్నది. ఇప్పటికైనా సంబంధిత శాఖ అధికారులు వంతెన నిర్మాణ పనులు పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

## సంపాదకీయం

# హుందాతనం కోల్పోతున్న రాహుల్ !

రాజకీయాల్లో హుందాతనం అవసరం. సమయానుకూలంగా మంచిగా మాట్లాడేలా వ్యవహరించాలి. సమస్యలపై అవగాహన ఉండాలి. అందులోనూ ప్రతిపక్షనేతగా ఉన్న వ్యక్తికి ఇవన్నీ అవసరం. ప్రతిపక్ష నేతగా సమర్థత ఉంటేనే రాణిస్తారు. అధికారంలో ఉన్నప్పుడు ఎలాగైనా చెల్లుతుంది. కానీ ప్రతిపక్షనేతగా రాణించాలంటే ప్రజల్లో తన వ్యక్తిత్వం కూడా పెంచుకోవాల్సి ఉంటుంది. మాటలు, చేతలు అన్నీ హుందాగా ఉండేలా చూసుకోవాల్సి ఉంటుంది. లోక్‌సభలో ప్రతిపక్షనేత రాహుల్ ఈ మధ్య మరీ దిగజారి పోయారు. మాటల్లో హుందాతనం లేదు. చేతల్లో అంతకన్నా లేకుండా పోయింది. సర్కస్‌లో జోకర్‌లా, డ్రామాల్లో విదూషకుడిలా ఆయన ప్రవర్తిస్తున్న తీరు జుగుప్స కలిగిస్తోంది. లోక్‌సభలో మాట్లాడాల్సిన సమయంలో మాట్లాడరు. మాట్లాడితే పస ఉండడం లేదు. సమస్యలపై అవగాహన ఉండడం లేదు. విషయంపై పట్టు ఉండడం లేదు. ఇవన్నీ కలగలిపి రాహుల్ గాంధీ విపక్ష నేతగా పూర్తిగా విఫలం అవుతూ వస్తున్నారు. ఇటీవల వరుసగా పార్లమెంట్ సమావేశాలు దెబ్బతినడానికి ప్రధాన కారణం కూడా రాహుల్ అన్న విషయం మరచిపోరాదు. తాజాగా ఆయన చేసిన వ్యాఖ్యలు ఆయన ఎంతగా దిగజారిపోయారో అనడానికి నిదర్శనంగా నిలిచాయి. ఆలింగనాలే ప్రధాన మంత్రి మోదీ విదేశీ దౌత్యం అంటూ... లోక్‌సభ విపక్ష నేత రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలు..ఆయన ఆహార్యం సామాన్యులకు కూడా వెగటు పుట్టించేలా ఉన్నాయి. అహంకారం హద్దులు దాటి రాహుల్ నోరుజారుతున్నారనడానికి ఇంతకన్నా నిదర్శం అక్కర్లేదు. ఇది ఓ రకంగా భారత ప్రతిష్ఠను దిగజార్చేలా ఉంది. ఇలాంటి ప్రతిపక్ష నేతను గతంలో ఎప్పుడూ చూడలేదని రక్షణమంత్రి రాజ్‌నాథ్‌సింగ్ చేసిన వ్యాఖ్యలు ముమ్మాటికీ నిజం. ఎందుకంటే భారత దౌత్యంపై రాహుల్ చేసినవి దిగజారుడు వ్యాఖ్యలు చూశాక ఇలాంటి ప్రతిపక్ష నేత ఉన్నందుకు దేశ ప్రజలు సిగ్గుపడాలి. ఆయన ప్రవర్తన ఆరోగ్యకరమైన ప్రజాస్వామ్యానికి ప్రమాదకరం. రాహుల్ వ్యాఖ్యలు విదేశాల్లో భారత్ ప్రతిష్ఠను దిగజార్చేలా ఉన్నాయి. ఎందుకంటే రాహుల్ అహంకారంతో చేసిన వ్యాఖ్యలు వ్యవహరించిన తీరు పిచ్చిగా మారుతోందనడానికి చెప్పడానికి సిగ్గుపడాల్సిన పనిలేదు. భావి భారత ప్రధాని అని కాంగ్రెస్ శ్రేణులంతా పొగడుతున్న వేళ..ఆయన భాషను, ఆహార్యాన్ని చూస్తుంటే..ఇతనూ ఒక నేతేనా అన్న సందేహం కలుగక మానదు. ఇలాంటి వారిచేతిలో భారత్ పదిలంగా ఉండగలదా అన్న భయం కలుగుతోంది. భారతదేశాన్ని నడపడానికి సుదీర్ఘ అనుభవం కావాలి. పనికిమాలిన నాటకాలు కాదు. ప్రజలు ఎన్నుకున్న ప్రభుత్వాన్ని జోకర్లని పిలవడం, మోడీని, అమిత్ షాలను కట్టగట్టి తిట్టడం పరిధికి మించిన విషయం. రాహుల్ వాడుతోన్న భాష మూర్ఖత్వాన్ని, నిరాశను తెలిజేస్తున్నాయి. ఇటలీ ప్రధాని జార్జియా మెలోనీని ఉద్దేశించి రాహుల్ చేసిన వ్యాఖ్యలు దిగజారుడు రాజకీయాలకు పరాకాష్టగా చెప్పుకోవాలి. అలాగే విదేశాల్లో వివిధ నేతలతో మోడీ ఆలింగనాలపైనా కువ్యాఖ్యలు చేశారు. నిజానికి ఓ ప్రతిపక్షనేతగా ఉన్న వ్యక్తి విదేశీ నాయకులపై రాజకీయ వ్యాఖ్యలు చేసేటప్పుడు గౌరవప్రదమైన వైఖరి ప్రదర్శించాల్సి ఉంటుంది. తానొక విపక్షనేతను అన్నది మరచి ఇలాంటి వ్యాఖ్యలు చేయడం ఆయన దిగజారుడు రాజకీయాలకు పారాకాష్టగా చూడాలి. రాహుల్‌గాంధీ భారత్ జోడో యాత్ర తరవాత ఆయన నాయకత్వం పట్ల ప్రజల్లో కొంత విశ్వసనీయతను పెంపొందించిందనడంలో సందేహం లేదు. ఆ యాత్రతో ఆయన ప్రజల మనిషిగా మారడానికి తపించారు. అయితే సార్వత్రిక ఎన్నికల అనంతరం కాంగ్రెస్‌ను మళ్లీ ఒక కుటుంబ వ్యవస్థగా మార్చేయడంతో భారత్ జోడో యాత్ర నాటి ఆదర్శం లేకుండా పోయింది. ఇప్పుడు జన్‌జి అంటూ మాట్లాడుతున్న రాహుల్ వారికి పార్టీలో అవకాశం ఇవ్వలేక పోయారు. ప్రియాంకగాంధీని వయనాడ్ నుంచి లోక్‌సభకు ఎన్నిక చేయించుకున్నారు. తల్లి సోనియాను రాజ్యసభకు పంపారు. తాను రాయబరేలి నుంచి ఎన్నికయ్యారు. ఇది కుటుంబ పార్టీ అనకుండా ఎలా ఉండగలం. వృద్దనేతలంతా కాంగ్రెస్‌లో పాతుకు పోయారు. యువ నేతలను దరిచేరనీయకుండా చూసుకుంటున్నారు. వీరు జన్‌జీ గురించి మాట్లాడడం విడ్డూరంగా ఉంది. తాను దక్షిణాదికి ప్రాతినిధ్యం వహిస్తున్నానని, తన సోదరుడు ఉత్తరాదికి ప్రాతినిధ్యం వహిస్తున్నాడని, తద్వారా తాము ఈ సువిశాల దేశాన్ని సమైక్యం చేస్తున్నామని ప్రియాంక చెప్పుకోవడం సిగ్గుచేటు. 2024 సార్వత్రిక ఎన్నికలలో 99 సీట్లు గెలుచుకుని కాంగ్రెస్ ప్రధాన ప్రతిపక్షంగా ఆవిర్భవించడంతో రాహుల్ విధేయులు ఆయనను కాబోయే ప్రధానమంత్రి అని కీర్తించడం ప్రారంభించారు. కొందరు మేధావులు, పాత్రికేయులు కూడా ఆ కీర్తనకు వంతపాడుతూ వచ్చారు. రెండు సంవత్సరాల తరువాత ఇప్పుడు వెనుతిరిగి చూస్తే అంత సీన్ రాహుల్‌కు లేదని అనిపిస్తోంది. తాజాగా రాహుల్ చేష్టలు, వ్యాఖ్యలు ఆయనలో నాయకత్వ పటిమ లేదని నిరూపించాయి. దేశవ్యాప్తంగా అనేక రాష్ట్రాల్లో కాంగ్రెస్ క్రమంగా వెనుకపడిపోతోంది. కాంగ్రెస్ పతనాన్ని రాహుల్‌గాంధీ నిలువరించలేక పోతున్నారు. ప్రధానమంత్రి పదవి విషయంలో నరేంద్ర మోదీతో పోలిస్తే .. రాహుల్‌లో క్రమశిక్షణ, హుందాతనం, విద్యార్హతలు, నాయకత్వ నైపుణ్యాలు ఎక్కడా కనిపించవు. సమయానుకూలంగా ఏదో ఓ సమస్యపై మాట్లాడడం, విదేశాలకు చెక్కేయడం అలవాటు చేసుకున్నారు. అక్కడా భారత పరువు పోయేలా మాట్లాడడం కూడా అలవాటు చేసుకున్నారు. 'ఓటు చోరీ'పై ఇలాగే చేశారు. ప్రతిపక్ష నేతగా ప్రధాని కన్నా ఎక్కువ కష్టపడాలి. ఎక్కువగా కృషి చేయాలి. యూపీఏ అధికారంలో ఉన్న పది సంవత్సరాలలో రాహుల్ మంత్రిపదవిని చేపట్టేందుకు అంగీకరించలేదు. దీంతో ఆయనకు అధికారంలో ఉండడం ఎలా అన్నది కూడా తెలియదు. ప్రస్తుత కల్లోల అంతర్జాతీయ పరిస్థితులలో ఈ సువిశాల దేశానికి ప్రభావశీల ప్రధానమంత్రి కాగలరని భారతీయ ఓటర్లు మాత్రం ఎలా నమ్ముతారు. గతంలో చేసిన తప్పుల నుంచి పాఠాలు నేర్చుకోలేని రాహుల్, ఇప్పటికీ పదేపదే అవే తప్పులు చేయడంతో పాటు, రాజకీయ హుందాను కోల్పోతున్నారు. 2019లో మోదీకి వ్యతిరేకంగా రాహుల్ నిర్వహించిన 'చౌకీదార్ చోర్' ప్రచారం ఘోరంగా విఫలమవడమే కాకుండా కాంగ్రెస్‌నే ఎదురు దెబ్బతీసింది. అయినప్పటికీ పాలనా వైఫల్యాలు లేదా తన సొంత పార్టీని గ్రామస్థాయి నుంచి పటిష్ఠం చేయడంపై దృష్టి పెట్టకుండా ప్రధాన మంత్రిపై వ్యక్తిగత విమర్శలు చేయడం ద్వారా మరింతగా దిగజారిన నేతగా ప్రజల్లో చులకన భావం మూటకట్టుకుంటున్నారు. ఇలాంటి వ్యక్తి నిజసానికి ప్రతిపక్ష నేతగా కూడా పనికిరాడు. ఇక ప్రధానిగా కావాలనుకంటున్న ఇతనికి వందిమాగధులు చేస్తున్న పొగడ్తలతో ఉబ్బిపోవడం తప్ప మరోటి తెలియడం లేదు. స్వయం ప్రకటితంగా ఇక తానే భావి ప్రధాని అనుకోవడంతో వచ్చిన మానసిక వైకల్యంగా చూడాలి. వీటిని అధిగమించితే తప్ప సమర్థనేతగా రాహుల్ రాణించడం కష్టం.

# పుస్తక వనం.. ఫ్యూచర్ లైబ్రరీ!




నార్వే రాజధాని ఓస్లో సమీపంలో 'నార్డ్‌మార్కా' అటవీ ప్రాంతంలోని వెయ్యి స్ప్రూస్ వృక్షాల వెనుక ఒక భావోద్వేగభరితమైన కథ దాగి ఉంది. ఇవి కలప కోసమో, నేటి వ్యాపార కాగితం కోసమో పెరుగుతున్న చెట్లు కావు. రాబోయే శతాబ్దంలో, అంటే 2114వ సంవత్సరంలో ముద్రించబోయే వంద రహస్య గ్రంథాలకు శ్వేత పత్రాలుగా మారేందుకు, ప్రకృతి ఒడిలో లాలించబడుతున్న అక్షర శిశువులు. ఈ ప్రకృతి సంపద.. భవిష్యత్ తరాల మేధస్సుకు కానుకగా ఇవ్వబోతున్న జీవ గ్రంథాలయం.

ఎక్కడికైనా సమాచారం క్షణాల్లో చేరిపోతున్న డిజిటల్ యుగమిది. ప్రతిదీ వేగంగా, తక్షణమే జరిగిపోవాలనుకునే ఈ ఆధునిక ప్రపంచంలో... ఒక కళాకారిణి మాత్రం శతాబ్దకాలం పాటు నిరీక్షించే ఓర్పును నమ్ముకుంది. స్కాట్లాండ్‌కు చెందిన ప్రఖ్యాత దృశ్య కళాకారిణి (ఎఱంఖుశ్రీ ూతీఱర్) కేటీ పాటర్సన్ 2014లో 'ఫ్యూచర్ లైబ్రరీ' అనే ఈ అపూర్వ ప్రాజెక్టుకు శ్రీకారం చుట్టారు. ఆమె ఆలోచన ప్రకారం, 2014 నుంచి ప్రతి ఏడాది ప్రపంచంలోని ఒక ప్రముఖ రచయిత లేదా రచయిత్రి ఒక సరికొత్త రచనను ఈ లైబ్రరీకి సమర్పిస్తారు. అయితే, ఆ రచనను చదివే హక్కు, ప్రచురించే హక్కు, కనీసం అందులో ఏముందో తెలుసుకునే హక్కు కూడా ఈ తరానికి లేదు. 2014 నుంచి 2114 వరకు... అంటే వందేళ్ల పాటు ప్రతి ఏటా సేకరించే వంద అద్భుత రచనలను ఒకేసారి ఆ నూరేళ్ల తర్వాతే ఒక మహా సంకలనంగా ముద్రిస్తారు. ఆ పుస్తకాల ముద్రణకు ఉపయోగించే కాగితాన్ని కూడా సమీప ఓస్లో అడవిలో పెంచుతున్న ఆ వెయ్యి స్ప్రూస్ చెట్ల నుంచే తయారు చేయాలన్నది సంకల్పం.

ఈ వందేళ్ల సాహిత్య యజ్ఞంలో భాగంగా ప్రతి ఏటా ఒక విశిష్ట రచయితను 'ఫ్యూచర్ లైబ్రరీ' బాధ్యులు ఎంపిక చేస్తారు. వారు భవిష్యత్ తరాలను, ఇంకా పుట్టని పాఠకులను ఊహిస్తూ తమ అంతరంగాన్ని అక్షరబద్ధం చేస్తారు. ఆ రచనను పూర్తి చేసిన తర్వాత, వారు దాన్ని ఎవరికీ చూపించకుండా, కేవలం హార్డ్ కాపీ రూపంలో ఒక పెట్టెలో పెట్టి సీల్ వేస్తారు. ఓస్లో ప్రాంతంలోనే ఉన్న డైక్‌మెన్ బ్యోర్వికా అనే ప్రజాగ్రంథాలయంలో ప్రత్యేకంగా నిర్మించిన 'సైలెంట్ రూమ్'లో వీటిని భద్రపరుస్తారు. అక్కడ రచయిత పేరు, శీర్షిక, ప్రచురించిన సంవత్సరం మాత్రమే సందర్శకులకు కనిపిస్తాయి. ఈ సాహిత్య యజ్ఞానికి మొదటి సమర్పకురాలిగా ప్రపంచప్రసిద్ధ కెనడియన్ నవలా రచయిత్రి, బుకర్ ప్రైజ్ విజేత మార్గరెట్ అట్వుడ్ ఎంపికయ్యారు. ఆమె 2014లో 'స్క్రిబ్లర్ మూన్' అనే ప్రచురితం కాని నవలను ఈ ప్రాజెక్టుకు అప్పగించారు.

ఆ తర్వాత డేవిడ్ మిచెల్, ఐస్లాండ్ కవి స్జోన్, టర్కిష్--బ్రిటిష్ రచయిత్రి ఎలిఫ్ షఫాక్, నోబెల్ బహుమతి గ్రహీత హాన్‌కాంగ్, ప్రఖ్యాత కవి ఓషన్ వువాంగ్, జింబాబ్వే రచయిత్రి త్సిత్సి దంగారెంబ్‌గాతో పాటు మన దేశం నుంచి అమితావ్ ఘోష్ కూడా ఉన్నారు. వీరంతా తమ అమూల్యమైన రచనలను ఈ అక్షర భాండాగారానికి అందించారు.

ఈ ప్రాజెక్టులో హృదయానికి హత్తుకునే అంశం ఏమిటంటే... ప్రకృతికి, సాహిత్యానికి మధ్య అల్లిన జీవ సంబంధం. నార్వే అడవిలో పెరుగుతున్న ఆ స్ప్రూస్ చెట్లు కాలాన్ని తమ వలయాలుగా మార్చుకుంటున్నాయి. మరోవైపు రచయితల మనసుల్లోని ఆలోచనలు కాగితాలపై అక్షరాలుగా మారి కాలానికి సవాలు విసురుతున్నాయి. నూరేళ్ల తర్వాత... ఈ చెట్లను నరికి కాగితంగా మార్చినప్పుడు, ఆ కాగితంపై ఈ వంద పుస్తకాలు ముద్రించబడతాయి. అంటే ఈ చెట్లు నూరేళ్ల తర్వాత పుస్తకాల రూపంలో మనుషులతో మాట్లాడతాయన్నమాట. ఎంతటి అద్భుతమైన భావన ఇది! ప్రకృతి, రచయిత, కాగితం, పాఠకుడు... ఈ నాలుగు అంశాల మధ్య శతాబ్ద కాలం పాటు సాగే ఒక అదృశ్య, అమర అనుబంధానికి ఈ ప్రాజెక్ట్ ఒక సజీవ సాక్ష్యం.

సాధారణంగా ఏ రచయిత అయినా తను రాసిన పుస్తకాన్ని సమాజం వెంటనే చదవాలని, విమర్శకులు మెచ్చాలని, పాఠకులు ఆదరించాలని కోరుకుంటారు. తాము బతికుండగానే ఆ కీర్తిని ఆస్వాదించాలని ఆరాటపడతారు. కానీ, ఫ్యూచర్ లైబ్రరీ కోసం రాస్తున్న రచయితలు మాత్రం ఆ ఆరాటాన్ని, కీర్తి కాంక్షను పక్కనపెట్టి, నిస్వార్థంగా కలం పడుతున్నారు. తాము రాసే అక్షరాలను తమ జీవితకాలంలో ఎవరూ చదవరు అని తెలిసి కూడా, వారు తమ గుండెల్లోని భావాలను కాగితంపై కుమ్మరిస్తున్నారు. ఇంకా జన్మించని భవిష్యత్ తరాల పాఠకులను మనసులో తలచుకుంటూ ఈ రచనలు చేస్తున్నారు. నేటి ప్రపంచం వేగానికి బానిస అయిపోయింది. ఇది టెక్నాలజీ సృష్టించిన మాయాజాలం. కానీ ఫ్యూచర్ లైబ్రరీ వీటన్నింటికీ భిన్నంగా, ఉద్దేశపూర్వకంగా 'వేచి ఉండడాన్ని' ఒక సంస్కృతిగా మార్చింది. అయితే ఈ ప్రాజెక్ట్ మనల్ని, మన సమాజాన్ని కొన్ని తీవ్రమైన ప్రశ్నల వైపు మళ్లిస్తుంది.

వందేళ్ల తర్వాత కూడా మానవాళి పుస్తకాలను ప్రేమిస్తుందా? అప్పటికి అసలు అడవులు మిగిలి ఉంటాయా? యంత్రాల యుగంలో మనుషులు కథలను, కవిత్వాన్ని ఆస్వాదించే హృదయాన్ని కలిగి ఉంటారా? ఈ వంద పుస్తకాలు వారికి ఒక అపూర్వ సాహిత్య సంపదగా కనిపిస్తాయా? లేక గత శతాబ్దపు మానవుల ఆలోచనా విధానాన్ని ప్రతిబింబించే చారిత్రక పత్రాలుగా మిగిలిపోతాయా? లేదంటే ఒక అద్భుతమైన పర్యావరణ -- కళా ప్రయోగంగా కీర్తించబడతాయా? ఈ ప్రశ్నలన్నింటికీ కాలం మాత్రమే సమాధానం చెప్పగలదు.

# 'కార్మిక' గుర్తింపును తొలగించొద్దు



'శ్రమైక జీవన సౌందర్యానికి సమానమైనది లేనే లేదోయ్..' అని మహాకవి శ్రీశ్రీ రాసినప్పుడు, అది కేవలం ఒక కవితా పంక్తి కాదు. మానవ నాగరికతను నిలబెట్టిన అసలు శక్తి ఎవరిదో ప్రకటించిన చారిత్రక సత్యం. ఈ ప్రపంచంలో రాజభవనాలు నిర్మించిన చేతులు రాజులవి కావు; చెమటతో రాళ్లను కరిగించిన కార్మికులవి. పర్వతాలను చీల్చి రహదారులు వేసింది శ్రమే. నదులపై వంతెనలు కట్టింది శ్రమే. భూమిని దున్ని ధాన్యం పండించింది శ్రమే. కర్మాగారాలను కదిలించి, సంపదను సృష్టించింది శ్రమే.

మనిషి చేతిలోని తొలి రాతి పనిముట్టు నుంచి నేటి కృత్రిమ మేధస్సు యుగం వరకు ప్రతి పురోగతి వెనుక నిలిచింది శ్రమే. అందుకే 'లేబర్' అనే పదం ఒక సాధారణ పరిపాలనా పదం కాదు. అది మానవ నాగరికతకు ప్రాణప్రదమైన చారిత్రక గుర్తింపు. అలాంటి చరిత్ర, పోరాటం, త్యాగాలను మోసుకొచ్చిన 'కార్మిక' అనే పదాన్ని తొలగించి, 'శక్తి' అనే కొత్త పేరును ప్రతిష్ఠించాలనే తెలంగాణ ప్రభుత్వ నిర్ణయం ఇపుడు అనేక ప్రశ్నలను లేవనెత్తుతున్నది. 18, 19వ శతాబ్దాల్లో పారిశ్రామిక విప్లవం ప్రపంచాన్ని మార్చింది. యంత్రాలు పెరిగాయి, పరిశ్రమలు విస్తరించాయి. కానీ అదే సమయంలో కార్మికులపై దోపిడీ కూడా అమానుష స్థాయికి చేరుకున్నది. రోజుకు 14 నుంచి 16 గంటల పని, బాల కార్మిక వ్యవస్థ, కనీస వేతనాల లేమి, సామాజిక భద్రత లేకపోవడం ప్రపంచ కార్మిక వర్గాన్ని తిరుగుబాటుకు నెట్టాయి.

1886 మేలో అమెరికాలోని చికాగో నగరం ప్రపంచ కార్మిక చరిత్రలో అగ్నిగర్భ క్షణంగా నిలిచిపోయింది. 'ఎనిమిది గంటల పని-ఎనిమిది గంటల విశ్రాంతి-ఎనిమిది గంటల మనిషి జీవితం' అనే నినాదంతో లక్షలాది మంది కార్మికులు వీధుల్లోకి వచ్చారు. ఈరోజు మనం పొందుతున్న ఎనిమిది గంటల పని హక్కు, కనీస వేతనాలు, వారాంతపు సెలవులు, సామాజిక భద్రత-ఖశ్రీశ్రీ్ష్ట్రవంవ ఖతీవ్ష్ట్రవ టతీబఊ్ం శీట ఉశీతీఎవతీం' ర్‌తీబస్త్రత్రశ్రీవం. అందుకే 'లేబర్' అనే పదం ఒక శాఖ పేరు కాదు; అది ఒక చరిత్ర, ఒక స్ఫూర్తి, ఒక వర్గ చైతన్యం.

భారత స్వాతంత్ర్య ఉద్యమాన్ని కూడా కేవలం రాజకీయ నాయకుల చరిత్రగా మాత్రమే చూడలేం. బొంబాయి టెక్స్‌టైల్ కార్మికులు, రైల్వే కార్మికులు, గనుల కార్మికులు, నౌకాశ్రయ కార్మికులు బ్రిటిష్ సామ్రాజ్యవాదాన్ని కుదిపేశారు. సమ్మెలు చేశారు. జైలు శిక్షలు అనుభవించారు. ప్రాణత్యాగాలు చేశారు. స్వాతంత్ర్య ఉద్యమాన్ని ప్రజా ఉద్యమంగా మార్చిన గొప్ప శక్తుల్లో కార్మిక వర్గం ఒకటి. అలాంటి చారిత్రక వారసత్వాన్ని మోస్తున్న 'కార్మిక' అనే పదాన్ని తొలగించడం అంటే చరిత్రను మరచిపోవడమే.

ప్రపంచవ్యాప్తంగా 'లేబర్' అనే పదానికి ప్రత్యేక గౌరవం ఉన్నది. ఐక్యరాజ్యసమితి ఆధ్వర్యంలో ఏర్పడిన సంస్థ పేరు కూడా భారతదేశంలో కేంద్ర ప్రభుత్వం ఇప్పటికీ 'కార్మిక మరియు ఉపాధి మంత్రిత్వ శాఖ' అనే పేరునే కొనసాగిస్తున్నది. దేశ రాజ్యాంగం కూడా సామాజిక, ఆర్థిక న్యాయాన్ని లక్ష్యంగా నిర్దేశించింది. కార్మిక సంక్షేమ చట్టాలు, కనీస వేతన చట్టాలు, సామాజిక భద్రతా పథకాలు అన్నీ 'లేబర్' అనే భావన చుట్టూనే రూపుదిద్దుకున్నాయి. అయితే తెలంగాణలో మాత్రమే ఈ చారిత్రక పదాన్ని మార్చాల్సిన అవసరం ఎందుకో?

కాంగ్రెస్ ప్రభుత్వం జారీ చేసిన జీవో నెం.97, తేదీ 16-06-2026 ద్వారా 'కార్మిక, ఉపాధి, శిక్షణ, కర్మాగారాల శాఖ' పేరును పేరుతో 'శక్తి'గా మార్చడం కేవలం నామకరణ సమస్య కాదు. ఇది ఒక భావజాల ప్రశ్న. పదాలు కేవలం పదాలు కావు. అవి చరిత్రను, విలువలను, వర్గ అస్తిత్వాన్ని మోస్తాయి. 'కార్మిక' అనే పదం శ్రమను కేంద్రంగా చూస్తుంది. కానీ 'శక్తి' అనే పదం అస్పష్టమైనది. అది కార్మిక చరిత్రను ప్రతిబింబించదు. కార్మిక హక్కుల పోరాటాలను గుర్తుచేయదు. ప్రపంచ కార్మిక వర్గం సాధించిన చారిత్రక విజయాలను సూచించదు. ఒకవేళ ఎప్పుడైనా వ్యవసాయ శాఖ పేరును మార్చితే? గిరిజన శాఖ పేరును మార్చితే? స్త్రీ సంక్షేమ శాఖ పేరును మార్చితే? ఆ వర్గాల ప్రత్యేక గుర్తింపు ఏమవుతుంది? అలాగే కార్మిక శాఖ అనే చారిత్రక గుర్తింపును ఎందుకు తొలగించాలి?

ప్రతి మే డే రోజున కార్మికులను కొనియాడుతాం. ప్రజాప్రతినిధులు చీపుర్లు పట్టుకొని శ్రమకు గౌరవం ఉందని చెప్తారు. ప్రభుత్వాలు 'శ్రమశక్తి' అవార్డులు ఇస్తాయి. కానీ అదే సమయంలో 'కార్మిక' అనే పదాన్నే తొలగిస్తే అది విరుద్ధ చర్య కాదా? శ్రమను గౌరవించడం అంటే కార్మికుడి చరిత్రను గౌరవించడం. కార్మికుడి గుర్తింపును కాపాడటం. కార్మికుడి పేరును చెరిపేసి శ్రమకు గౌరవం ఇవ్వలేం.

ఈ భూమిపై ప్రతి ఇటుక వెనుక ఒక కూలీ చేతి ముద్ర ఉన్నది. ప్రతి పంట వెనుక రైతు చెమట ఉన్నది. ప్రతి పరిశ్రమ వెనుక కార్మికుడి జీవితం ఉన్నది. కూలీ లేకుండా సంపద లేదు. శ్రమ లేకుండా నాగరికత లేదు. కార్మికుడు లేకుండా అభివృద్ధి లేదు. సామ్రాజ్యాలు కూలిపోయాయి. రాజ్యాలు మారిపోయాయి. అధికారాలు వచ్చాయి, పోయాయి. కానీ ప్రపంచాన్ని నిలబెట్టింది మాత్రం శ్రమే.

శ్రమను మరచిపోయిన సమాజం తన మూలాలను మరచిపోతున్నది. కార్మికుడి గుర్తింపును చెరిపివేసిన సమాజం తన భవిష్యత్తునే చెరిపివేసుకుంటున్నది. 'కార్మిక' అనే పదం కేవలం ఒక పేరు కాదు. అది చికాగో అమరవీరుల రక్తం. అది బొంబాయి కార్మిక సమ్మెల జ్ఞాపకం. అది భారత స్వాతంత్ర్య పోరాటపు నినాదం. అది ప్రపంచ కార్మిక వర్గపు గౌరవ చిహ్నం. అందుకే రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన జీవో నెం.97ను పునఃసమీక్షించాల్సిన అవసరం ఉన్నది. 'కార్మిక, ఉపాధి, శిక్షణ, కర్మాగారాల శాఖ' అనే చారిత్రక పేరును యథాతథంగా కొనసాగించాలి. ప్రపంచాన్ని నడిపేది అధికారం కాదు, శ్రమే. చరిత్రను సృష్టించేది రాజులు కాదు, కార్మికులు. శ్రమను గౌరవిద్దాం. కార్మిక చరిత్రను కాపాడుకుందాం. కార్మికుడి గుర్తింపును నిలబెట్టుకుందాం. శ్రమే సృష్టికి మూలం. కార్మికుడే నాగరికతకు నిర్మాత!

## బిజినెస్

### మహీంద్రా కొత్త కార్లు: ధరలు ఇలా..



మహీంద్రా అండ్ మహీంద్రా స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా.. రెండు కొత్త బీఈ 6 ఎలక్ట్రిక్ వెర్షన్‌లను ఆవిష్కరించింది. ఒకటి స్పోర్టెక్ వేరియంట్ కాగా.. మరొకటి ఫార్ములా ఈ ఫ్రీడమ్ ఎడిషన్ ఉన్నాయి.

**మహీంద్రా బీఈ 6 స్పోర్టెక్**

స్పోర్టెక్ అనేది బీఈ 6 లైనప్‌లోని కొత్త ఫ్లాగ్‌షిప్ వేరియంట్. దీని ధర రూ. 19.45 లక్షలు (ఎక్స్ షోరూమ్). ఢ్యుఘ్యూ స్కీమ్ కింద రూ. 11.45 లక్షలకు కొనుగోలు చేయవచ్చు. బీఈ 6 స్పోర్టెక్ వేరియంట్ చూడటానికి సాధారణ మోడల్ మాదిరిగా కనిపించినప్పటికీ.. ఇందులో ప్రత్యేకమైన స్పోర్టెక్ బ్యాడ్జ్ చూడవచ్చు. ఎల్ఈడీ హెడ్‌లైట్స్, సీ షేప్ ఎల్ఈడీ డీఆర్ఎల్, టూ-టోన్ అల్లాయ్ వీల్స్‌తో ఇది ఆకట్టుకుంటుంది. కాగా ఇది గ్రాఫైట్ స్టార్మ్ ఎక్స్‌టీరియర్ రంగులో అందుబాటులో ఉంది. స్పోర్టెక్ నలుపు, లేత గోధుమ రంగు ఇంటీరియర్‌ను పొందుతుంది. మధ్యలో స్పైన్ లేని కొత్త డాష్‌బోర్డ్‌తో వస్తుంది. ఈ లేఅవుట్ మూడు 12.3-అంగుళాల డిస్‌ప్లేలను అమర్చడానికి స్థలాన్ని కల్పిస్తుంది. ఇది వైర్‌లెస్ ఛార్జింగ్ ప్యాడ్, ఖూదీ టైప్-సి పోర్ట్‌లకు యాక్సెస్‌ను కూడా మెరుగుపరుస్తుంది. ఇది 59 కిలోవాట్, 79 కిలోవాట్ బ్యాటరీ ఎంపికలతో లభిస్తుంది. దీని రేంజ్ 682 కి.మీ. వరకు ఉంటుంది. దీనికి వెనుక భాగంలో అమర్చిన ఎలక్ట్రిక్ మోటార్ ఉంది, ఇది 282 దీప్ట్రజూ పవర్, 380 చీఎ టార్క్ ప్రొడ్యూస్ చేస్తుంది.

**మహీంద్రా బీఈ 6 ఫార్ములా ఈ ఫ్రీడమ్ ఎడిషన్**

మహీంద్రా రూ. 24.45 లక్షల (ఎక్స్-షోరూమ్) ధరతో బీఈ 6 ఫార్ములా ఈ ఫ్రీడమ్ ఎడిషన్‌ను లాంచ్ చేసింది. ఇది కొన్ని ప్రత్యేకమైన కాస్మెటిక్ అంశాలను పొందినప్పటికీ.. స్టాండర్డ్ దీజు 6 లాగానే కనిపిస్తుంది. అయితే ఇందులో ఫార్ములా ఈ బ్యాడ్జ్‌లు చూడవచ్చు. ఫార్ములా జు ఫ్రీడమ్ ఎడిషన్, డ్రైవర్ అండ్ ప్యాసింజర్ కాక్‌పిట్‌లను విభజించే సెంట్రల్ స్పైన్‌తో కూడిన పాత డాష్‌బోర్డ్ లేఅవుట్‌తో వస్తుంది. ఇందులో డ్యూయల్ 12.3-అంగుళాల డిస్‌ప్లేలు, డ్యూయల్ జోన్ ఆటోమేటిక్ క్లైమేట్ కంట్రోల్, వైర్‌లెస్ ఛార్జింగ్ ప్యాడ్, యాంబియంట్ లైటింగ్, 540-డిగ్రీ కెమెరా, 16-స్పీకర్ల హర్మాన్ కార్డాన్ సౌండ్ సిస్టమ్ ఉన్నాయి.

# హర్మ్యూజ్ నేర్పిన పాఠం..
# భారత్ ప్లాన్ బి!

దేశీయంగా ఎల్‌పీజీ ఉత్పత్తికి టార్గెట్లు

**ఢిల్లీ:** పశ్చిమాసియాలో ఏర్పడిన అలజడి మన వంట గదిపై ప్రభావం చూపింది. హర్మ్యూజ్ మూసివేతతో వంట గ్యాస్‌కు తీవ్ర కొరత ఏర్పడింది. భవిష్యత్‌లో ఇలాంటి పరిస్థితులు తలెత్తకుండా ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఎల్‌పీజీ ఉత్పత్తికి పబ్లిక్, ప్రైవేట్‌రంగ రిఫైనరీలకు, చమురు వెలికితీసే కంపెనీలకు లక్ష్యాలను నిర్దేశించింది. ప్రభుత్వం ఇలా లక్ష్యాలు నిర్దేశించడం ఇదే తొలిసారి. దేశీయంగా అవసరాలకు సరిపడా నిల్వలు వీలైనంత వరకు ఇక్కడే సమకూర్చుకోవడం ప్రభుత్వ ఉద్దేశంగా కనిపిస్తోంది. ఈ మేరకు తాజాగా పెట్రోలియం, సహజవాయువు మంత్రిత్వ శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. మొత్తం 21 కంపెనీలకు రోజుకు 63,810 టన్నులు ఎల్‌పీజీ ఉత్పత్తిని లక్ష్యంగా నిర్దేశించింది.

**రోజుకు 91వేల టన్నులు**

దేశీయంగా ఎల్‌పీజీ వినియోగం భారీగా పెరిగింది. ప్రభుత్వ ప్రోత్సాహంతో దాదాపు అన్ని ఇళ్లలో వంట గ్యాస్ వినియోగిస్తున్నారు. ఒక్క 2025-26 ఆర్థిక సంవత్సరంలోనే 33.2 మిలియన్ టన్నుల ఎల్‌పీజీని భారత్ వినియోగించింది. అంటే రోజుకు సగటున సుమారు 91 వేల టన్నులన్నమాట. అందులో కేవలం 13.1 మిలియన్ టన్నులు, అంటే రోజుకు 35,900 టన్నులు మాత్రమే దేశీయంగా ఉత్పత్తి అయ్యింది. మిగిలిన 21.3 మిలియన్ టన్నులు (రోజుకు 58,400 టన్నులు) గ్యాస్‌ను విదేశాల నుంచి మనం దిగుమతి చేసుకున్నదే. 64 శాతం దిగుమతులపై ఆధారపడనిదే స్టవ్ వెలగని పరిస్థితి ఉండటం గమనార్హం.

**హర్మ్యూజ్ నేర్పిన గుణపాఠం**

అమెరికా- ఇరాన్ మధ్య యుద్ధం కారణంగా హర్మ్యూజ్ జలసంధి మూతపడింది. దేశీయ అవసరాలకు దిగుమతి




చేసుకునే ఎల్‌పీజీలో 90 శాతం ఈ జలసంధి ద్వారానే వస్తోంది. ఈ కీలక రవాణా మార్గం మూతపడడంతో దేశీయంగా వంట గ్యాస్‌కు తీవ్ర కొరత ఏర్పడింది. అప్పటికప్పుడు దేశీయ ఉత్పత్తిని పెంచాలని రిఫైనరీలకు ప్రభుత్వం ఆదేశించింది. కమర్షియల్ సిలిండర్ విక్రయాలపై ఆంక్షలు పెట్టింది. గృహ వినియోగ సిలిండర్ బుకింగ్ గడువునూ పెంచింది. పైప్డ్ గ్యాస్‌ను ప్రోత్సహించింది.

**రిలయన్స్‌కు అత్యధికంగా**

దేశీయంగా సరిపడా ఉత్పత్తి ఉంటే ఇలాంటి పరిస్థితులు తలెత్తేవి కాదని భావించిన ప్రభుత్వం.. రిఫైనరీలు, చమురు వెలికి తీసే కంపెనీలకు ఎల్‌పీజీ ఉత్పత్తి లక్ష్యాలను నిర్దేశించింది. మొత్తం 18 ప్రభుత్వరంగ రిఫైనరీలకు 31,470 టన్నుల ఎల్‌పీజీని ఉత్పత్తి చేయాలని రోజువారీ లక్ష్యాన్ని నిర్దేశించింది. ప్రైవేటు రంగంలోని రిలయన్స్‌కు అత్యధికంగా 18 వేల టన్నులను టార్గెట్‌గా పెట్టింది. నయారా ఎనర్జీకి 4,480 టన్నులు, మహారత్నకు చెందిన ఓఎన్‌జీసీ, గెయిల్ కంపెనీలకు 6,460 టన్నులు ఉత్పత్తి చేయాలని తెలిపింది. ప్రతి ఆరు నెలలకు జనవరి 1న, జులై 1న దేశీయ అవసరాలను అనుసరించి కొత్త లక్ష్యాలను నిర్దేశిస్తామని ప్రభుత్వం తన ఉత్తర్వులు పేర్కొంది.

## ఈ వారం ఐపీఓలు: 7 కంపెనీలు రూ.6400 కోట్లు

ఇంటర్నెట్ డెస్క్: దలాల్ స్ట్రీట్‌లో పబ్లిక్ ఇష్యూల సందడి కొనసాగుతోంది. ఈ వారం కూడా పలు కంపెనీల ఐపీఓలు ఎంట్రీ ఇవ్వనున్నాయి. ఏడు కంపెనీలు సంయుక్తంగా రూ.6,400 కోట్ల నిధులను సమీకరించనున్నాయి. లలితా జువెలరీ, హోరైజన్ ఇండస్ట్రియల్ వంటి పలు కంపెనీలు ఇందులో ఉన్నాయి. మరి వాటి వివరాలు పరిశీలిస్తే.. బ్లాక్‌స్టోన్ మద్దతు కలిగిన హోరైజన్ ఇండస్ట్రియల్ పార్క్ కంపెనీ ఆగస్టు 17న పబ్లిక్ ఇష్యూకు రానుంది. రూ.2,600 కోట్ల నిధులను సమీకరించనుంది. ఒక్కో షేరు ధర రూ.57-60గా కంపెనీ నిర్ణయించింది. ఐపీఓ నిధులను కంపెనీ రుణాల చెల్లింపునకు ఉపయోగించనుంది. ప్రముఖ ఆభరణాల తయారీ కంపెనీ లలితా జువెలరీ కూడా రూ.1700 కోట్ల నిధుల లక్ష్యంతో ఆగస్టు 17న పబ్లిక్ ఇష్యూకు వస్తోంది. ఒక్కో షేరు ధర రూ.190-201గా కంపెనీ నిర్ణయించింది. రూ.1200 కోట్ల విలువైన తాజా షేర్లు, రూ.500 కోట్ల విలువైన షేర్లు ఆఫర్ ఫర్ సేల్ రూపంలో విక్రయిస్తున్నారు. శంకేశ్ జువెలర్స్ రూ.367 కోట్లు నిధుల సమీకరణతో ఆగస్టు 18న పబ్లిక్ ఇష్యూకు వస్తోంది. ధరల శ్రేణి రూ.88-93గా కంపెనీ నిర్ణయించింది. 2.95 కోట్ల తాజా




షేర్లు, కోటి షేర్లు ఆఫర్ల ఫర్ సేల్ రూపంలో విక్రయానికి ఉంచుతున్నారు. ఫిల్మ్ అండ్ టెలివిజన్ సన్‌షైన్ పిక్చర్స్ రూ.282 కోట్ల లక్ష్యంతో ఆగస్టు 18న ఐపీఓకు వస్తోంది. ధరల శ్రేణి రూ.342-360 కంపెనీ నిర్ణయించింది. 48 లక్షల తాజా షేర్లు, 30.37 లక్షల షేర్లు ఆఫర్ ఫర్ సేల్ రూపంలో విక్రయిస్తున్నారు. గాజా క్యాపిటల్ బ్రాండ్‌కు చెందిన గాజా అసెట్ మేనేజ్‌మెంట్ రూ.550 కోట్ల నిధుల లక్ష్యంతో ఆగస్టు 19న ఐపీఓకు వస్తోంది. ధరల శ్రేణి రూ.152-160 గా కంపెనీ నిర్ణయించింది. రూ.450 కోట్ల తాజా షేర్లు, రూ.100 కోట్ల ఆఫర్ ఫర్‌సేల్ రూపంలో ఈ ఐపీఓ సబ్‌స్క్రిప్షన్‌కు రానుంది. టెంప్‌సెన్స్ ఇన్‌స్ట్రుమెంట్స్ (ఇండియా) ఆగస్టు 20న పబ్లిక్ ఇష్యూకు వస్తోంది. రూ.95 కోట్ల తాజా షేర్లు, రూ.1.85 కోట్ల షేర్లు ఆఫర్ ఫర్ సేల్ రూపంలో ఉండనున్నాయి. గోల్డ్ అండ్ సిల్వర్ ప్లాట్‌ఫాం అగ్మోంట్ ఎంటర్‌ప్రైజెస్ రూ.825 కోట్ల నిధుల లక్ష్యంతో ఆగస్టు 21న పబ్లిక్ ఇష్యూకు రానుంది. రూ.620 కోట్ల తాజా షేర్లు, రూ.205 కోట్ల ఆఫర్ ఫర్‌సేల్ రూపంలో షేర్లు విక్రయిస్తున్నారు. ధరల శ్రేణిని కంపెనీ వెల్లడించలేదు. స్కైవేస్ ఎయిర్ సర్వీసెస్ కంపెనీ కూడా రూ.583 కోట్ల నిధుల లక్ష్యంతో ఆగస్టు 24న పబ్లిక్ ఇష్యూకు వస్తోంది.

**కొనుగోళ్ల వైపు ఎఫ్‌పీఐలు**

ఆగస్టు మొదటి అర్ధభాగంలో విదేశీ పోర్ట్ ఫోలియో ఇన్వెస్టర్లు కొనుగోళ్ల వైపు నిలిచారు. ఈ మధ్య కాలంలో నికరంగా రూ.16,621 కోట్ల విలువైన ఈక్విటీ షేర్లను కొనుగోలు చేశారు. జులైలోనూ దాదాపు రూ.20,200 కోట్ల భారత ఈక్విటీ షేర్లను ఎఫ్‌పీఐలు కొనుగోలు చేసినట్లు సెంట్రల్ డిపాజిటరీ సర్వీసెస్ లిమిటెడ్ డేటా పేర్కొంది.

# అర్ధ శతకంతో మెరిసిన జురెల్..
# టీమిండియా భారీ స్కోర్..!

గాలే టెస్టులో తొలి రోజే పటిష్ట స్థితిలో నిలిచిన భారత జట్టు రెండో రోజు తడబడింది. దేవ్‌దత్ పడిక్కల్(167) భారీశతకంతో మెరిసినా.. మిడిలార్డర్ బ్యాటర్లు చేతులెత్తేశారు. వర్షం ప్రభావంతో శ్రీలంక బౌలర్లు పుంజుకోవడంతో స్కోర్ వేగం తగ్గింది. అయితే.. టీ సెషన్‌లో ధ్రువ్ జురెల్(51), మానవ్ సుతార్(24)లు విలువైన భాగస్వామ్యం నెలకొల్పారు. ఆఖర్లో పేసర్ ప్రభాత్ జయసూర్య(4-109) వరసగా వికెట్లు తీయడంతో భారత్ ఆలౌట్ అంచున నిలిచింది. తొలి టెస్టులో భారీ స్కోర్ దిశగా సాగుతున్న భారత జట్టు రెండో రోజు దేవ్‌దత్ పడిక్కల్(167 : 230 బంతుల్లో 15 ఫోర్లు, సిక్సర్) ఔటయ్యాడు. మొట్టమొదటి సెంచరీతో భారత జట్టు భారీ స్కోర్‌కు బాటలు వేసిన ఈ కుర్రాడు రెండో రోజు లంచ్ తర్వాత వెనుదిరిగాడు. ఓవర్ నైట్ స్కోర్ 288/2తో ఆట మొదలెట్టిన టీమిండియా.. చూస్తుండగానే రిషభ్ పంత్(39), కేఎల్ రాహుల్(82) వికెట్లు కోల్పోయింది. వెంటవెంటనే ఇద్దరూ కీలక ప్లేయర్లు ఔటైన వేళ.. ధ్రువ్ జురెల్(51) ఇన్నింగ్స్ నిర్మించిన పడిక్కల్.. డబుల్ సెంచరీకి 33 పరుగుల దూరంలో ఆగిపోయాడు. అనంతరం క్రీజులోకి వచ్చిన రవీంద్ర జడేజా(13) విఫలమైనా.. జురెల్ ఆచితూచి ఆడాడు. లహిరు కుమార ఓవర్లో మానవ్ సుతార్(24) బౌండరీతో స్కోర్ నాలుగొందలు దాటింది. అర్ధ శతకం సాధించిన జురెల్‌ను ప్రభాత్




జయసూర్య కాసేపటికే సుతార్‌ను డగౌట్ చేర్చాడు. సిరాజ్ త్వరగా వెనుదిరిగినా కుల్దీప్ యాదవ్(12 నాటౌట్) పట్టుదలగా ఆడాడు. ప్రసిధ్ కృష్ణ(1 నాటౌట్) కూడా వికెట్ కాచుకోవడంతో రెండో రోజు ఆట ముగిసే సరికి 9 వికెట్ల నష్టానికి భారత్ 460 పరుగులు చేసింది.

## ప్చ్.. చైనాతో డ్రా.. బోణీ అవకాశం చేజారిందిలా..!

ఎఫ్ఐహెచ్ మహిళల హాకీ వరల్డ్‌కప్‌ను భారత జట్టు డ్రాతో ఆరంభించింది. ఒలింపిక్ కాంస్య పతక విజేత చైనాతో ఆదివారం హోరాహోరీ మ్యాచ్‌లో ఆధిక్యంలో నిలిచిన టీమిండియా ఆఖర్లో పట్టుసడలించింది. పెనాల్టీ కార్నర్‌ను సద్వినియోగం చేసుకున్న చైనా 2-2తో స్కోర్ సమం చేసింది. దాంతో మన జట్టు గెలవాల్సిన మ్యాచ్ కాస్త డ్రాగా ముగిసింది. భారత్ తరఫున నవ్‌నీత్, దీపికలు చెరొక గోల్‌తో రాణించారు. ఎఫ్ఐహెచ్ హాకీ వరల్డ్‌కప్‌లో భారత పురుషుల జట్టు అదిరే బోణీ కొట్టగా.. మహిళలు మాత్రం డ్రాతో సరిపెట్టుకున్నారు. వాగ్నర్ హాకీ స్టేడియంలో ఆదివారం చైనాను నిలువరించడంలో విఫలమైన టీమిండియా 2-2తో మ్యాచ్‌ను డ్రాగా ముగించింది. మ్యాచ్ మొదలైన 8వ నిమిషంలోనే నేహ అందించిన పాస్‌ను నవ్‌నీత్ మెరుపు వేగంలో ప్రత్యర్థి గోల్‌పోస్ట్‌లోకి పంపింది. అయితే.. 15వ నిమిషంలో ఝూంగ్ ఇంగ్ చైనాకు తొలి గోల్ అందించగా స్కోర్ 1-1తో సమం అయింది. రెండో అర్ధ భాగంలో దీపిక డ్రాగ్ ఫ్లిక్ గోల్‌తో ఆధిక్యంలో నిలిచిన భారత్ ఆపై బంతిపై నియంత్రణ కోల్పోయింది. పెనాల్టీ కార్నర్‌ను సద్వినియోగం చేసుకున్న చైనా 2-2తో మ్యాచ్‌ను డ్రా చేసుకుంది.



## స్పోర్ట్స్

### ఫైనల్లో కంగుతిన్న సన్‌రైజర్స్.. హండ్రెడ్ ట్రోఫీని ముద్దాడిన ట్రెంట్ రాకెట్స్..!




మహిళల హండ్రెడ్ లీగ్‌లో కొత్త ఛాంపియన్ అవతరించింది. లార్డ్స్ వేదికగా ఆదివారం జరిగిన ఫైనల్లో జయభేరి మోగించిన ట్రెంట్ రాకెట్స్ తమ కలను సాకారం చేసుకుంది. లీగ్ దశలో దుమ్మురేపిన సన్‌రైజర్స్ లీడ్స్(ాబఅతీఙంవతీం ాववసం)ను టైటిల్ పోరులో 91 పరుగులకే కట్టడి చేసిన రాకెట్స్.. అనంతరం స్వల్ప లక్ష్యాన్ని అలవోకగా ఛేదించింది. ఆల్‌రౌండ్ షోతో అదరగొట్టిన అష్లే గార్డ్‌నర్ సారథ్యంలోని రాకెట్స్ ది హండ్రెడ్ ట్రోఫీని ఎగరేసుకుపోయింది. ఇంగ్లండ్ గడ్డపై నిర్వహించిన మహిళల హండ్రెడ్ లీగ్ 2026 టైటిల్‌ను ట్రెంట్ రాకెట్స్ ఒడిసిపట్టింది. లార్డ్స్ మైదానంలో ఏకపక్షంగా జరిగిన ఫైనల్లో సన్‌రైజర్స్ లీడ్స్‌పై భారీ విజయంతో ఛాంపియన్‌గా అవతరించింది రాకెట్స్. చిన్నపాటి లక్ష్యాన్ని 54 బంతుల్లోనే ఊఫ్‌మనిపించింది గార్డ్‌నర్ బృందం. 92 పరుగుల ఛేదనలో ఓపెనర్లు సోఫియా డంక్లే(41), బేత్ మూనీ(31 నాటౌట్)లు శుభారంభమిచ్చారు. సన్‌రైజర్స్ బౌలర్లను ఎడాపెడా ఉతికేసిన ఈ ద్వయం బౌండరీతో స్కోర్‌బోర్డును ఉరికించింది. డంక్లే, నాట్ సీవర్ బ్రంట్(4)లు ఔటైనా.. కెప్టెన్ అష్లే గార్డ్‌నర్(9 నాటౌట్)తో కలిసి రాకెట్స్‌ను తొలిసారి హండ్రెడ్ లీగ్ విజేతగా నిలిపింది మూనీ.


**రెండో అత్యల్ప స్కోర్**

లీగ్ దశలో సంచలన ఆటతో ఫైనల్ చేరిన సన్‌రైజర్స్ లీడ్స్ ఆఖరి మెట్టుపై తడబడింది. ఫామ్‌లో ఉన్న ఫొబె లిచ్‌ఫీల్డ్(10) సహా, మిడిలార్డర్ బ్యాటర్లు విఫలమవ్వడంతో అనూహ్యంగా 91 పరుగులకే ఆలౌటైంది. రాకెట్స్ బౌలర్లలో కిమ్ గార్త్(2-18), సమంతా బేట్స్(2-17), చార్లీ ఫిలిప్స్(2-12)లు రెండేసి వికెట్లతో రాణించగా.. సథర్‌లాండ్ 25 పరుగులతో టాప్ స్కోరర్‌గా నిలిచింది. ఫలితంగా డానియల్ గిబ్సే సారథ్యంలోని ఆరెంజ్ ఆర్మీ ఈ లీగ్ ఫైనల్లో రెండో అత్యల్ప స్కోర్ నమోదు చేసింది.

## ‘కొరియన్ కనకరాజు’కు హాలిడే బూస్ట్..
## 9వ రోజూ అదరగొట్టిన వరుణ్ తేజ్ సినిమా!




మెగా ప్రిన్స్ వరుణ్ తేజ్ హీరోగా మేర్లపాక గాంధీ దర్శకత్వంలో తెరకెక్కిన హారర్ కామెడీ చిత్రం ‘ కొరియన్ కనకరాజు’ బాక్సాఫీస్ వద్ద అదే జోరును కొనసాగిస్తోంది. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా వచ్చిన హాలిడే అడ్వాంటేజ్‌ను పూర్తిగా సద్వినియోగం చేసుకుంది. హాలిడే కావడంతో థియేటర్లలో ప్రేక్షకుల రద్దీ పెరగడంతో పాటు టికెట్ సేల్స్ కూడా బాగానే పెరిగాయి. ఆగస్టు 15 స్వాతంత్ర్య దినోత్సవం రోజున బుక్‌మైషో, డిస్ట్రిక్ట్ ప్లాట్‌ఫామ్‌లలో కలిపి దాదాపు 56 వేల టికెట్లు అమ్ముడైనట్లు సమాచారం. విడుదలైన తొమ్మిదో రోజున కూడా ఈ స్థాయిలో టికెట్ డిమాండ్ ఉండటం సినిమాకు పాజిటివ్ అంశంగా మారింది. హాలిడే కారణంగా ఫ్యామిలీ ఆడియెన్స్‌తో పాటు యూత్ కూడా థియేటర్లకు రావడంతో ‘కొరియన్ కనకరాజు’కు మంచి ఆక్యుపెన్సీ నమోదైనట్లు తెలుస్తోంది. ఇప్పటికే సినిమాకు వచ్చిన వర్డ్ ఆఫ్ మౌత్ కూడా ప్రేక్షకులను థియేటర్ల వైపు తీసుకువస్తున్నట్లు ట్రేడ్ వర్గాలు భావిస్తున్నాయి. టికెట్లకు డిమాండ్ పెరగడంతో పలు ప్రాంతాల్లో థియేటర్ యాజమాన్యాలు అదనపు షోలను కూడా ఏర్పాటు చేసినట్లు తెలుస్తోంది. ముఖ్యంగా హాలిడే రోజున పెరిగిన ఆక్యుపెన్సీని దృష్టిలో పెట్టుకుని మరిన్ని షోలు అందుబాటులోకి తీసుకురావడం సినిమాకు మరో బూస్ట్ ఇచ్చింది. సాధారణ రోజులతో పోలిస్తే స్వాతంత్ర్య దినోత్సవం నాడు ప్రేక్షకుల స్పందన మెరుగ్గా ఉండటంతో.. రాబోయే రోజుల్లో కూడా సినిమా బాక్సాఫీస్ వద్ద తన రన్‌ను కొనసాగించే అవకాశం కనిపిస్తోంది. స్వాతంత్ర్య దినోత్సవం తర్వాత వచ్చిన ఆదివారం కూడా ‘కొరియన్ కనకరాజు’కు కీలకంగా మారింది. ముఖ్యంగా ఆదివారం సాయంత్రం షోలకు టికెట్లకు మంచి డిమాండ్ కనిపిస్తున్నట్లు సమాచారం. హాలిడే వీకెండ్‌లో వచ్చిన బూస్ట్‌తో ఆదివారం కూడా సినిమా మరో మంచి నంబర్ నమోదు చేసే అవకాశం ఉందని ట్రేడ్ వర్గాలు అంచనా వేస్తున్నాయి. సినిమా ఇదే స్థాయిలో ప్రేక్షకులను ఆకట్టుకుంటే రెండో వీకెండ్‌లోనూ వసూళ్లు నిలకడగా ఉండే అవకాశం ఉంది. వరుణ్ తేజ్ ఈ సినిమాలో ఇప్పటివరకు చేయని తరహాలో హారర్ కామెడీ జానర్‌లో కనిపించారు. మేర్లపాక గాంధీ తనదైన కామెడీ టచ్‌తో పాటు హారర్ ఎలిమెంట్స్‌ను మేళవించి సినిమాను తెరకెక్కించారు. ఈ చిత్రంలో రితికా నాయక్ కథానాయికగా నటించారు. యూవీ క్రియేషన్స్, ఫస్ట్ ఫ్రేమ్ ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్లపై సినిమాను నిర్మించారు. ప్రముఖ సంగీత దర్శకుడు థమన్ ఈ చిత్రానికి సంగీతం అందించారు. మొత్తానికి తొమ్మిదో రోజుకు చేరుకున్నప్పటికీ ‘కనకరాజు’కు టికెట్ డిమాండ్ కొనసాగడం విశేషంగా మారింది. ముఖ్యంగా ఇండిపెండెన్స్ డే హాలిడే సినిమాకు మంచి బూస్ట్ ఇవ్వడంతో.. ఆదివారం కూడా ఇదే జోరు కొనసాగుతుందా, రెండో వీకెండ్‌లో బాక్సాఫీస్ వద్ద ఎలాంటి నంబర్లు నమోదు చేస్తుందనేది ఆసక్తికరంగా మారింది.




## బాక్సాఫీస్ వద్ద సూర్య రికార్డుల మోత..
## రెండు రోజుల్లోనే రూ.100 కోట్ల క్లబ్‌లో ‘విశ్వనాథ్ అండ్ సన్స్’!

కోలీవుడ్ స్టార్ హీరో సూర్య బాక్సాఫీస్ వద్ద తన సత్తా ఏంటో మరోసారి నిరూపించారు. వెంకీ అట్లూరి దర్శకత్వంలో తెరకెక్కిన తాజా పాన్ ఇండియా చిత్రం ‘విశ్వనాథ్ అండ్ సన్స్’ బాక్సాఫీస్ వద్ద సంచలన వసూళ్లతో దూసుకుపోతోంది. సినిమా విడుదలైన కేవలం రెండు రోజుల్లోనే ప్రపంచవ్యాప్తంగా రూ. 100 కోట్లకు పైగా గ్రాస్ కలెక్షన్లను సాధించి అరుదైన రికార్డును సృష్టించింది.వీశీజఱవం ఈ చిత్రంలో సూర్య సరసన మమిత బైజు హీరోయిన్‌గా నటించగా, రాధికా శరత్‌కుమార్, రవీనా టాండన్ తదితరులు కీలక పాత్రల్లో కనిపించారు. జి.వి. ప్రకాష్ కుమార్ అందించిన సంగీతం సినిమా విజయానికి ప్రధాన బలంగా నిలిచింది. సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్, శ్రీకర స్టూడియోస్ పతాకాలపై సూర్య సృష్టించిన ఈ సునామీ వసూళ్లతో ట్రేడ్ వర్గాలు సైతం విస్మయం వ్యక్తం చేస్తున్నాయి. ప్రస్తుతం థియేటర్ల వద్ద ‘బ్లాక్‌బస్టర్ విశ్వనాథ్ అండ్ సన్స్’ జోరు కొనసాగుతుండటంతో చిత్ర యూనిట్ ఆనందంలో మునిగిపోయింది. త్వరలోనే ఈ సినిమా మరిన్ని రికార్డులను బ్రేక్ చేసే అవకాశం ఉందని సినీ విశ్లేషకులు భావిస్తున్నారు.ఖ

## రెండు రోజుల్లోనే రూ.80 కోట్లు..
## బాక్సాఫీస్ వద్ద దుమ్మురేపుతున్న
## ఇమ్రాన్ హష్మీ ‘ఆవారాపన్ 2’



బాలీవుడ్ నటుడు ఇమ్రాన్ హష్మీ ప్రధాన పాత్రలో నితిన్ కక్కర్ దర్శకత్వంలో తెరకెక్కిన తాజా చిత్రం ‘ఆవారాపన్ 2’ బాక్సాఫీస్ వద్ద సంచలనం సృష్టిస్తోంది. స్వాతంత్ర్య దినోత్సవ వీకెండ్ కానుకగా ఆగస్ట్ 14న ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ సినిమా విడుదలైన రోజు నుంచే బాక్సాఫీస్ వద్ద భారీ వసూళ్లతో దూసుకుపోతోంది. ఈ సినిమాతో పోటీగా బరిలోకి దిగిన సినిమాల కంటే ముందు వరుసలో నిలిచి తన జోరును కొనసాగిస్తోంది. మొదటి రోజుతో పోలిస్తే శనివారం ఈ సినిమా కలెక్షన్స్ ఏకంగా 53 శాతానికి పైగా వృద్ధిని నమోదు చేశాయి. తాజాగా రిపోర్ట్స్ ప్రకారం.. దేశవ్యాప్తంగా దాదాపు 10,496 షోలతో ‘ఆవారాపన్ 2’ రెండవ రోజు రూ. 33.75 కోట్ల నెట్ వసూళ్లను సాధించింది. దీంతో రెండు రోజుల్లో భారతదేశంలో దీని నెట్ కలెక్షన్లు రూ. 55.75 కోట్లకు చేరుకోగా, ఇండియా గ్రాస్ రూ. 66.90 కోట్లుగా నమోదయ్యాయి. కేవలం దేశంలోనే కాకుండా ఓవర్సీస్ మార్కెట్‌లోనూ ఈ చిత్రం సత్తా చాటుతోంది. శనివారం విదేశాల్లో సుమారు రూ. 3.50 కోట్లు రాబట్టగా, మొత్తం ఓవర్సీస్ గ్రాస్ రూ. 6 కోట్లకు చేరింది. దీంతో ఈ సినిమా ప్రపంచవ్యాప్త గ్రాస్ కలెక్షన్స్ సుమారు రూ. 72.90 కోట్లకు చేరుకుని, రూ. 80 కోట్ల మైలురాయికి చేరువయ్యింది. 2007లో వచ్చిన కల్ట్ హిట్ ‘ఆవారాపన్’ చిత్రానికి ఇది సీక్వెల్‌గా వచ్చింది. మొదటి భాగం మొత్తం వసూలు చేసిన కలెక్షన్ల కంటే, ఈ సీక్వెల్ ఒక్క రోజులోనే దానికంటే సుమారు 27 రెట్లు అధిక వసూళ్లను సాధించి సరికొత్త రికార్డుల వైపు అడుగులు వేస్తోంది. ఈ చిత్రంలో ఇమ్రాన్ హష్మీతో పాటు దిశా పటాని, షబానా ఆజ్మీ, సువిందర్ విక్కీ తదితరులు కీలక పాత్రలు పోషించారు. ఆదివారం వీకెండ్ ముగిసేసరికి కలెక్షన్స్ మరింత బలపడే అవకాశం ఉందని ట్రేడ్ వర్గాలు అంచనా వేస్తున్నాయి.



## ‘ఇరుముడి’లోని
## అయ్యప్ప సాంగ్ చూశారా?

రవితేజ హీరోగా చేస్తున్న లేటెస్ట్ సినిమా ‘ఇరుముడి’. అయ్యప్పస్వామి నేపథ్యం కూడా ఇందులో కొంతమేర ఉంది. ఇప్పటికే పాటలు, ట్రైలర్ రిలీజయ్యాయి. ఈ శుక్రవారమే (ఆగస్టు 21) మూవీ థియేటర్లలోకి రానుంది. ఈ క్రమంలోనే తాజాగా హైదరాబాద్‌లో ఈవెంట్ నిర్వహించారు. ఇందులోనే ‘మల్లెపూల పల్లకి’ అంటూ సాగే అయ్యప్ప పాటని విడుదల చేశారు. శివ నిర్వాణ దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమాలో రవితేజ ఓ మధ్య తరగతి తండ్రిగా నటించాడు. ప్రియా భవానీ శంకర్ ఇతడికి జంటగా కనిపించనుంది. నక్షత్ర అనే బాలనటి, రవితేజ కూతురిగా చేసింది. జీవీ ప్రకాశ్ సంగీతమందించాడు. మైత్రీ మూవీ మేకర్స్ నిర్మించింది. గత కొన్నేళ్లుగా హిట్ అనేది లేని రవితేజకు ఇది కమ్ బ్యాక్ అవుతుందని అభిమానులు అనుకుంటున్నారు. మరి ఇదెంత వరకు నెరవేరుస్తుందో చూడాలి?

Printed and Published by V. Srinivas Reddy on behalf of M/s SAI KRISHNA PUBLICATIONS, Owned by M/s SAI KRISHNA PUBLICATIONS, Printed at – Sree Seshasai Enterprises, Plot No.98/1, Co-operative Industrial Estate, IDA Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri District, Telangana. Published at H.No.3-5-182, Kotagally, Ushaprasad Multiplex back side, Nizambad District-503001, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2010/35558 Phone No. 9440231967